గాంధీ వర్ధంతి (పుణ్యతిథి) తేది 30వ జనవరినాడు. లెప్రసి(కుష్ఠువాధి) నివారణదినం మరియు కుష్ఠువ్యాధి సీళ్ళ అమ్మకపథకం ప్రారంభం చేస్తారు. కుష్ఠువ్యాధి ఒక క్రిమి వలన సంభవిస్తుంది.

This gesture evokes the blessings of Mahatma in the control of the twin scourges, cousins, tuber culosis and leprosy.

ఈ జ్ఞాపకార్థ అభినయం ఈరెండు తోడుజబ్బులు అరికట్టడానికి మహాత్ముని దీవెనలు వేడుకొనటం.

* Two Mahatmas of this century : Mother Teresa and Father Gandhiji – "messiah of the poor". Both had an "experiment with truth", to replace hatred by love; wrong by forgiveness, discord by harmony, doubt by faith and despair by hope.

— *Deccan Chronicle*

mankind మానవకోటి

* There is only one race, the race of mankind.

ఒకే ఒక తెగ/జాతి లేదా వంశం/కులం గలదే మానవకోటి.

—Sai Baba

* Man is a social animal. మనిషి సంఘజీవి. —Seneca

marriage వివాహం

* Marriage is a legal union between a man and woman as husband and wife. —*Oxford Dictionary*
* Marriages are made in Heaven; at times, in Hell.

  కళ్యాణ ఘడియ దగ్గర బడగానే కాబోయే అల్లుడు వెతుక్కుంటూ వస్తాడు. పెండ్లిళ్ళు దైవ నిర్ణయం; ఒకప్పుడు దుర్భరం.
* Marriage is an exercise in controlling the senses.

  వివాహం ఇంద్రియ నిగ్రహానికి అభ్యాసం. —Sai Baba
* Marriage is a public announcement of a private affair.

  వివాహమంటే ఇద్దరి మనోఐక్యతను బహిరంగ పరచుట
* సీతారాములవలె, పార్వతీ పరమేశ్వరుల వలె, లక్ష్మీనారాయణుల వలె సుఖంగా చిరకాలం జీవించండి.
* శ్రీరస్తు శుభమస్తు కళ్యాణమస్తు

  శ్లో. శ్రీరామపత్నీ జనకస్యపుత్రీ, సీతాంగనాసుందర కోమలాంగీ,

  భూగర్భజాతా భువనైకమాతా, వధూవరాభ్యాం వరదా భవన్తు.

  వివాహ మహోత్సవము జరుపుటకు దైవజ్ఞులు సుముహూర్తము నిశ్చయించినారు గాన తామెల్లరు బంధుమిత్ర పరివార సమేతముగా విచ్చేసి వధూవరులను ఆశీర్వదించి మా ఆతిథ్యము స్వీకరించి మమ్మానందింపజేయ ప్రార్థన. .....బంధు మిత్రుల అభినందనలతో
* కళ్యాణం అంటే శుభపరంపర మూడుముళ్ళు పడటం నయనానందకరం. సర్వ సన్మంగళాని భవన్తు.
* మనసున మనసైన జంటకు మా మనసైన శుభాకాంక్షలు.
* శ్లో. జానక్యాః కమలామలాంజలిపుటే యాః పద్మరాగాయితాః

  న్యస్తా రాఘవ మస్తకే చ విలసత్కుందప్రసూనాయితాః

  స్రస్తాః శ్యామలకాయకాంతికలితా యా ఇంద్రనీలాయితాః

  ముక్తాస్తాశ్శుభదా భవన్తు భవతాం శ్రీరామవైవాహికాః

టీక. వధూవరులారా! జానక్యాః = సీతాదేవియొక్క, కమలతామరలవంటి, అమల = స్వచ్ఛమైన, అంజలిపుటే= దొప్పల వంటి దోసిలి యందున్న, యాఃయే, అవి(ఆముత్యాలు) పద్మరాగాయితాఃపద్మరాగమణులవలె ఎఱ్ఱ వర్ణము(అరుణ వర్ణము) పొందినవో, యాఃయే ముత్యాలు, రాఘవమస్తకే చ= రాముని శిరస్సు నందున(మీదన), న్యస్తాఃఉంచబడినవై, కుందప్రసూనాయితాఃతాఃతెల్లని) మల్లె పుష్పములవలె, విలసత్= ప్రకాశించుచున్నవో, అవి(ఆముత్యాలు) ప్రస్తాఃజారినవై, శ్యామల కాయ= నీల శరీర, కాంతి = రంగును, కలితా= పొందినవై, ఇంద్రనీలాయితాఃతాఃఇంద్రనీలమణులవలె (నీలముగా) ప్రకాశించుచున్నవో, శ్రీరామ వైవాహికాఃతాఃసీతారామ కళ్యాణము నందలి, తాముక్తాఃతాఃఆ ముత్యములు, భవతాం= మీకు, శుభదాఃతాఃశుభముల నిచ్చునవి, భవన్తు = అగుగాక.

తాత్పర్యము :- వధూవరులారా! శ్రీ సీతారామ కళ్యాణ సమయమున జానకీదేవి కమలములవంటి హస్తముల జంటతో ఏర్పడిన దొప్పల వంటి దోసిలిలో తెల్లని ముత్యములు పద్మరాగమణుల వలె ఎఱ్ఱగా ప్రకాశించుచున్నవో, ఆ ముత్యములే తలంబ్రాలసమయమున శ్రీరామచంద్రుని శిరస్సున ఉంచబడి వికసించిన తెల్లని మల్లె పుష్పములను పోలుచున్నవో, తరువాత ఆముత్యములు జారుతూ శ్రీరాముని నీలమేఘశరీరకాంతిని గ్రహించి ఇంద్రనీలమణులవలె నీలముగా ప్రకాశించుచున్నవో అట్టిముత్యములు వధూవరులగు మీకు శుభములను కలిగించు గాక.

* అయం ముహూర్తః సుముహూర్తోఽస్తు

* శ్లో. మాంగల్యం తంతునానేన మమ జీవనహేతునా
కంఠే బధ్నామి సుభగే త్వం జీవ శరదశ్శతమ్ ॥

మంగళసూత్రధారణ సమయంలో వరుడు ఉచ్చరించు శ్లోకం : ఓ సౌభాగ్యవతీ ! నా జీవనము కొరకు కారణమైన ఈ మంగళసూత్రమును

కట్టుచున్నాను. నూరేండ్లు వర్ధిల్లుము.(దీర్ఘాయుష్మంతురాలవుకమ్మ).

వధూవరులకు అందరి దీవెనలు:

శ్లో. శతమానంభవతి శతాయుః పురుషః
శతేంద్రియ ఆయుష్యేవేంద్రియే ప్రతితిష్ఠతి ॥

* Best wishes for a long and happy married life.

సుదీర్ఘ 'వైవాహికజీవితానికి' శుభాకాంక్షలు. మంగళాశీస్సులు

* May Heaven's choicest Blessings be showered on the young couple.

నూతన వధూవరుల పై ఆ పరమాత్ముని అంతులేని/ విలువగల దీవెనలు వెదజల్లబడుగాక.

* Wish you both a happy and prosperous wedded life.

మీ ఉభయుల దాంపత్య జీవితము సుఖశాంతులతో వర్ధిల్లుగాక.

* Convey our blessings to the newly married couple.

నూతనవధూవరులకు మా శుభాకాంక్షలు తెలియజేయండి.

* Nursery song:

Scissors and string, scissors and string,
When a man's single he lives like a king.
Needles and pins, needles and pins,
When a man marries his trouble begins.

memento జ్ఞాపిక

memento is a thing to be preserved for life.

జీవితాంతం జ్ఞప్తిచేసుకునేది జ్ఞాపిక.

memory జ్ఞాపకశక్తి

* We must always have old memories and young hopes. —Arsene Houssaye

మనకు దీర్ఘకాలపు జ్ఞాపకాలు, లేత ఆశలు ఉండాలి.

mercury పాదరసం

* White metal, quicksilver, the metal that flows.
  ద్రవించే లోహం.
* Mercury whitens gold పాదరసం బంగారాన్ని తెలుపుచేస్తుంది.
* Mercurial temperament నిలకడ లేని నడవడి.

might బలం

* Might is right. బలం చలామణి అవుతుంది.
* Mighty man is not able to fight with millimicron virus.
  సూక్ష్మాతి సూక్ష్మవైరస్‌తో స్థూలకాయుడు సమరం సలుపలేకుండా ఉన్నాడు.

milk పాలు

* తెల్లనివన్నీ పాలు కావు నల్లనివన్నీ నీళ్ళూ కావు.
  Appearances are deceptive.
  పై మెరుగులు చూచి మోసపోరాదు.
* Breast milk is the best milk for the baby.
  శిశువు(న) కు తల్లిపాలు శ్రేష్ఠం.

mind మనస్సు

* A feeble body weakens the mind. — Roussean, Emite
  దుర్బలమైన శరీరం మనస్సును క్రుంగదీస్తుంది.
* A feeble mind weakens the body.
  దుర్బలమైన మనస్సు శరీరాన్ని క్రుంగదీస్తుంది.
* You must make the mind the servant of God, not the slave of senses. —Sai Baba
  మీ మనస్సును దైవానికి అర్పించండి, తుచ్ఛభోగములకు బానిస కానీయకండి.
* *The mind is its own place, and in itself*

Can make a heaven of hell, a hell of heaven.

—Milton, *Paradise Lost*

మనస్సు మర్కటపోకడ పోతుంది. స్వర్గంలో నరకాన్ని, నరకంలో స్వర్గాన్ని సృష్టించగలదు.

* శ్లో: ఉద్ధరేత్ ఆత్మనా ఽఽ త్మానమ్, నా ఽ త్మానమ్ అవసాదయేత్,
ఆత్మైవహి ఆత్మనో బంధుః, ఆత్మైవ రిపుః ఆత్మ నః.

గీత, 6వ ఆ. శ్లో.5

మనుష్యుడు వివేకముతో గూడిన మనస్సు చేత తన్ను సంసారము నుండి ఉద్ధరించుకొనవలయును. మనస్సే మనుష్యునకు మిత్రము. విషయాసక్తమగు మనస్సే మనుష్యునకు శత్రువు.

* Desires fetter the mind. కోరికలు మనస్సుకు సంకెళ్ళు.

mistake తప్పు

* To tolerate some one else's mistake is one thing. To forgive them even greater.

ఇతరుల తప్పులను సహించటం విశేషమే అయినా ఆ తప్పులను క్షమించటం ఇంకా విశేషం. —Brahma Kumaris

* తప్పులెన్నువారు తమ తప్పులెరుగరయా !
విశ్వదాభిరామ వినురవేమ.

mob మూక

* It has been very truly said that the mob has many heads, but no brains. —Rivarol

మూకకు(మంది ఉన్నారుకాబట్టి) పెక్కుతలలున్నాయి కాని మెదడు లేదు.

moderation మితి

* Some people practise moderation to excess.

—Graffiti, *Deccan Chronicle*

కొందరు మితిని అతిగా అవలంబిస్తారు.

* Moderation should be the motto in life; abhor excess. అతి హాని, మితిహాయి.
* Food should not be too salty, too hot, too bitter, too sweet, too sour. —Sai Baba

అతి సర్వత్ర వర్జయేత్. అతివద్దు, మితిలో ఉండండి.

money డబ్బు

* Money comes and goes; Morality comes and grows. —Sai Baba

ధనం వస్తుంది పోతుంది; కాని నీతి మాత్రం పెరుగుతుంది.

* Money is a good servant but a bad master.

—Bacon

ధనం నీ అదుపులో ఉండాలి, నీవు దాని అదుపులోగాదు.

* If you would know the value of money , go and try to borrow some.

—Franklin, *Poor Richard's Almanac*

అప్పుకోసం పోతే ధనం విలువ తెలుస్తుంది.

* The almighty dollar. —Washington Irving

సర్వశక్తివంతమైన డాలర్.

* The love of money is the root of all evil.

—I Timothy. VI.10

ధనతృష్ణ చెడుకు దారితీస్తుంది.

* Money makes many things. ధనమూలమ్ ఇదమ్ జగత్.
* Man earns money, later money purchases him.

మనిషి డబ్బును సంపాదిస్తాడు, తరువాత డబ్బు మనిషిని కొనుక్కుంటుంది.

* Money can't buy you love ఆదరణే మహాభోగం.
* Money is half the root of all evil; the other half is not having any.

సగం వ్యవహారాల్లో డబ్బు పాపిష్ఠిది; మిగతా సగంలో డబ్బులేనందున బాధ.

onument జ్ఞాపకచిహ్నం

* Deeds, not stones, are the true monuments of the great. —Motley

మహానుభావుల జ్ఞాపకార్థం చిహ్నాలు వారియొక్క చేతలు, అంతేకాని శిలలుకావు.

* Taj Mahal, *viz* , Mumtaj Mahal – the world's most famous monument to love.

తాజ్ మహాల్ అనగా ముంతాజ్ మహాల్ — ప్రేమకు ప్రతిరూపం.

* Hydrocephalus is a monument to TB meningitis.

బృహత్ శిరస్సు మెదడు క్షయకు మరపురాని మాలిన్య చిహ్నం.

motor cycle

* Beware! Tempting drive leads to a death ride.

మోటర్ సైకిల్ మితిమీరిన వేగం మృత్యు బాటకు దారితీస్తుంది.

muscle పేశి, కండరం

* The same group of muscles gives rise to smile or frown. ఒకే పేశి సముదాయం చిరునవ్వుకు, కోపమునకు కారకము.

music సంగీతం

* భగవంతునికి భక్తునికి మధ్య వారధి సంగీతం. —గాయని టి.తులసి
* Music is divine. గానం భగవత్ ప్రీతి.

n

name పేరు

* A good name is all that you should aspire for, during your life. —Sai Baba

మంచి పేరు ప్రతిష్ఠ జీవిత గమ్యం అని కృషి చేయాలి.

* Name is the insignia of one's identity.

నామధేయం తమ పరిచయమునకు కీలకం.

nature ప్రకృతి

* Nature is a volume of which God is the author.

ప్రకృతి అనే గ్రంథానికి దైవం గ్రంథకర్త. —Harvey

* Nature is the best teacher. ప్రకృతి గురువుతో సమానం.
* Nature and Time are the best healers.

ప్రకృతి, కాలం— ఈరెండూ మానవ కోటికి మనుగడలు.

necessity ఆవశ్యకత

* Necessity is often the spur to genius.

ఆవశ్యకత తరచుగా మేధకు ముల్లులాంటిది. —Balzac

* Necessity makes even the timid brave. —Sallust

ఆవశ్యకత పిరికిపందను గూడ పరాక్రమశాలిగా చేస్తుంది.

* Necessity is the mother of invention.

ఆవశ్యకత నూతనకల్పనకు నాంది.

తల్లిపాల కోసం తడువు కొనటం పురిటి బిడ్డ నైజం.

neighbour ఇరుగు పొరుగువారు

* We can live without our friends but not without our neighbours. —Thomas Fuller

స్నేహితులు లేకుండా జీవించవచ్చుగాని ఇరుగుపొరుగువారు లేకుండా జీవించలేము.

* When your neighbour's house is afire, your own property is at stake. —Horace

ఇరుగుపొరుగు వారి ఇల్లు నిప్పు అంటుకుంటే నీ ఆస్తికి ముప్పు.

* Thou shalt love thy neighbor as thyself.

ఇరుగుపొరుగు వారిని ప్రేమతో చూడు. —Leviticus.XIX.18

nerve నరం, నాడి

* The same nerve gives rise to pleasure or pain.
  సుఖానుభూతికి, బాధకు ఒకే నాడి కారకం.

news వార్త

* News spreads like wild fire.
  వార్త కారుచిచ్చులా పాకుతుంది.
* వార్త ఒక వార్తా పత్రిక. Vartha is a Telugu newspaper.
* If a man bites a dog, that is news. —John Bogart
  మనిషి కుక్కను కరిస్తే అది ఒక వింత వార్త.
* Newspapers are the world's mirrors.
  వార్తా పత్రికలు విశ్వం యొక్క ప్రతిబింబాలు. —James Ellis

noble కులీనత గల

* Noble fathers have noble children. —Euripides
  పులిపిల్ల పులే.
* Nursing is a noble profession.
  నర్సుల సేవ కులీనతగల వృత్తి.

O

oath ప్రమాణం

oath-taking cermony by the ministers.
మంత్రుల ప్రమాణ స్వీకారం.

* As rigid as on oath. ప్రమాణమంత పటిష్టమైనది.
* Oath hath a sacred value. ప్రమాణమందు పవిత్రత కలదు

obesity కొవ్వు కాయం

* Obesity is tyranny of fat cells in the body.
  కొవ్వుకాయం శరీరంలోని కొవ్వు కణముల క్రూరప్రభుత్వం.
* Let not broad mind and narrow waist change places.

❋ Girth control మొత్తతగ్గించండి.

obituary చావు వార్త

❋ Leader is dead.

నాయకుని మృతి; నాయకుని కన్ను మూత. ఆయనను కొనియాడారు. ఆయన చేసిన సేవలను శ్లాఘించారు.

❋ చావుకబురు చల్లగా చెప్పమన్నారు.

❋ భగవత్సన్నిధికి చేరారు.

Attained the Lotus Feet of the Lord; slept in the Lord; called to Glory; Burial mass at church;Memorial Service.

❋ నిర్యాణం –స్వర్గస్థులైనారని తెలుపుటకు చింతిస్తున్నాం.

❋ తీవ్ర సంతాపం వెలిబుచ్చారు Express deep sorrow.

❋ మరణంపట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

Expressed shock over the bereavement.

❋ వారి ఆత్మశాంతించుగాక !

Homage: May the soul rest in peace.

❋ వారు చిరస్మరణీయులుగా ఉండుగాక !

May he / she be ever remembered.

❋ నిర్యాణం death. ❋ Tearful homage బాష్పతర్పణం

❋ అనురాగస్మృతి Loving remembrance.

❋ పరమపదించినారు. He/she is dead.

❋ Nation bade a tearful farewell to the departed soul. అస్తమించినవారికి అశ్రుపూరిత వీడ్కోలు.

❋ Host of dignitaries being invited to the 'funeral dais'. సంతాపవేదిక మీద ఆసీనులవమని పెద్దలకు విజ్ఞప్తి.

❋ Mortal remains consigned to flames.

దేహాన్ని దహనం చేస్తున్నారు.

* The flames of the pyre soaring high.
  చితి మంటలు పై పైకి ఎగసిపోతున్నాయి.
* Rich tributes paid to the departed soul.
  దివంగతుడైన వీరునకు ఘనంగా నివాళులు అర్పించారు, శ్రద్ధాంజలి ఘటించారు. కీ॥శే॥ అనగా కీర్తిశేషుడు(లు) తరించారు.
* వర్ధంతినాడు దివ్యస్మృతి.
  Fond remembrance on death anniversary.

* నిక్కమైనమంచి నీలమొక్కటె చాలు
  తళుకుబెళుకు రాళ్ళు తట్టెడేల
  కులమునుద్ధరించు కొడుకొక్కడెచాలు
  విశ్వదాభిరామ వినురవేమ.

obsequies నిర్యాణం తర్వాత అంత్య క్రియలు

* దశదిన కర్మ, దశాహం, పెద్దకర్మ. Tenth day ceremony.
* Obituary obsequies.
  అశ్రుతర్పణంతో ఉత్తరక్రియలు జరుపుతున్నారు.

obstacle ఆటంకం

Obstacles fortify the spirit. —Brahma Kumaris
ఆటంకాలు ఆవేశాలను/ ఆశయాలను ఉద్వేగ పరుస్తాయి/ ఉత్తేజ పరుస్తాయి.

occasion సందర్భము

* Flowers, fruits and food form part of the celebrations,auspicious or inauspicious, merry or sorrowful, e.g. birth or death; birthday or deathday celebrations. Hence these three are considered sacred.
  పుష్పములు, ఫలములు, భోజనం, శుభ అశుభకార్యంలోను, ఉల్లాస

మరియు విషాద ఘట్టములోను చోటు చేసుకుంటాయి, ఉదా. పుట్టుక సంబరంలోనూ, గిట్టుట విషాదంలోనూ, జయంతి నిర్వహణలోనూ వర్ధంతి కార్యక్రమంలోనూ, ఈ మూడూ వాడుతూ ఉంటారు. కాబట్టి ఇవి పవిత్రమైన వస్తువులు; వాటికి పురుడు, మైల ప్రభావములులేవు అనగా అవి ఈ భావనకు అతీతము.

old వృద్ధ

* వృద్ధనారీ పతివ్రత.
* 'Old is gold'—who dare deny gold is precious!
  వృద్ధాప్యం స్వర్ణయుగం— స్వర్ణం విలువైనది కాదనుటకు ఎవరికి దమ్ములున్నాయి?
* Add life to years, not years to life.
  వయస్సు వృద్ధికే గాదు, వయస్సు ఉల్లాసానికి కృషిచేయండి.
* వృద్ధాప్యంలో రోజుకు దోసెడు బియ్యం, పిడికెడు పప్పు, చెమ్చానూనె చాలు.

order క్రమం

* Order is Heaven's first law.

—Pope, *An Essay on Man*

క్రమం పాటించడం సృష్టిలో ప్రథమ సూత్రం.

oyster ముత్తెపు చిప్ప

* If oysters tolerated grit there would be no pearls.

—*Medicine Digest*

ముత్తెపుచిప్పలు సహనం ప్రదర్శిస్తే ముత్యాలు ఉండవు గదా.

p

pain బాధ

* The same nerve gives pain or /and pleasure.
  అదేనాడి నొప్పిని కలుగజేస్తుంది ఉల్లాసాన్ని కలుగజేస్తుంది.

❋ *We are born in other's pain,*
And perish in our own.

—Francis Thompson, *Daisy*

తల్లి (పురిటి) నొప్పిలో పుడ్తాం, మన నొప్పితో కన్నుమూస్తాం.

❋ The pain of the mind is worse than the pain of the body. —Syrus

మనోవ్యథ శరీర బాధకన్నా ఉతుకుష్టం.

❋ What causes the most pain– The mistake or the criticism for the mistake? —Brahma Kumaris

వ్యథకు కారణం ఒక తప్పా? లేకదానిపై వినబడే విమర్శా ?

painting చిత్రపటం

❋ A picture is a poem without words. —Horace

చిత్రపటం పదములులేని పద్యం.

parents తల్లి దండ్రులు

మాతృదేవో భవ, పితృదేవో భవ.

❋ కష్ట పెట్టబోకు కన్నతల్లిమనస్సు,
నష్ట పెట్టబోకు నాన్నమనసు,
తల్లి తండ్రులన్న దైవసన్నిభులురా,
లలిత సుగుణజాల ! తెలుగుబాల !

passion మనోభావం

❋ Unguided passions lead to the downfall of the human being.

పగ్గం లేని మనోభావాలైన కామక్రోధాలే మనిషి పతనానికి కారణాలు.

patience తాలిమి

❋ Be patient **with** your patient.

రోగిపై తాలిమి చూపండి.

❋ Patience pays in the long run.

సహనం సమస్యలను సరిద్దిదుతుంది.

❋ *We are born in other's pain,*
And perish in our own.

—Francis Thompson, *Daisy*

తల్లి (పురిటి) నొప్పిలో పుడ్తాం, మన నొప్పితో కన్నుమూస్తాం.

❋ The pain of the mind is worse than the pain of the body. —Syrus

మనోవ్యథ శరీర బాధకన్నా ఉతుకుష్టం.

❋ What causes the most pain– The mistake or the criticism for the mistake? —Brahma Kumaris

వ్యథకు కారణం ఒక తప్పా? లేకదానిపై వినబడే విమర్శా ?

painting చిత్రపటం

❋ A picture is a poem without words. —Horace

చిత్రపటం పదములులేని పద్యం.

parents తల్లి దండ్రులు

మాతృదేవో భవ, పితృదేవో భవ.

❋ కష్ట పెట్టబోకు కన్నతల్లిమనస్సు,
నష్ట పెట్టబోకు నాన్నమనసు,
తల్లి తండ్రులన్న దైవసన్నిభులురా,
లలిత సుగుణజాల ! తెలుగుబాల !

passion మనోభావం

❋ Unguided passions lead to the downfall of the human being.

పగ్గం లేని మనోభావాలైన కామక్రోధాలే మనిషి పతనానికి కారణాలు.

patience తాలిమి

❋ Be patient **with** your patient.

రోగిపై తాలిమి చూపండి.

❋ Patience pays in the long run.

సహనం సమస్యలను సరిద్దిదుతుంది.

గలగలా గోదారి కదలిపోతుంటేను
బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరులుతాయి
అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై, నిఖిలమై నిలిచి ఉండేదాక
రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయని కీర్తి
మాచెవుల రింగుమని మారు మ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం —నీ పాటలే పాడుతాం
జై తెలుగు తల్లీ ! జై తెలుగు తల్లీ ! —శంకరంబాడి సుందరాచారి

peace శాంతి

* Remove ego and desire and you have peace.

—Sai Baba

అహం, కోరికలు దూరం చేయండి, శాంతి దగ్గరకొస్తుంది/ లభిస్తుంది.

* Fountain of Peace within. —Sai Baba

అంతర్ శాంతి జ్వాల.

pen కలం

* The pen is the tongue of the mind.

కలం మనస్సు యొక్క రసజ్ఞ. —Cervantes, *Don Quixote*

* The pen is mightier than the sword.

కత్తి కన్నా కలం పదును.

* Pen friends promote penmanship .

కలం పరిచయం కళాపోషకం.

* The ink of the scholar is more sacred than the blood

of the martyr. —Mohammed, *Tribute to Reason*

పాండిత్యుని కలంలోని సిరా బొట్టు ప్రాణత్యాగి రక్త బిందువు కన్నా మిన్న.

penny పెన్ని, కాను

* Penny-wise, pound-foollish. —Burton

పైసలను ఖాతరు చేసి రూపాయలు వదులుకొనుట.

* కోటి విద్యలు కాసు కొరకే.

permanent శాశ్వతం

* Youth and beauty are not permanent.

వయసు, సొగసు శాశ్వతం కావు.

physician వైద్యుడు

* He is the best physician who is the most ingenious inspirer of hope. —Samuel Taylor Coleridge

ఆశను రగిలించేవాడే అసలైన భిషక్కు.

* The physician heals, Nature makes well.

—Aristotle

వైద్యుడు నయం చేసే వరకే, ప్రకృతి బాగుచేస్తుంది.

* Nature, time and patience are the three great physicians. —H.G.Bohn

ప్రకృతి, కాలం, ఓర్పు: మూడు ఉన్నత భిషక్కులు.

* God heals and the doctor takes the fee.

—Franklin, *Poor Richard's Almanac*

భగవంతుడు నయం చేస్తాడు, డాక్టరు ఫీసు తీసుకుంటాడు.

pilgrimage తీర్థయాత్ర

* Wish you Divine Darshan of the Deity .

దైవం యొక్క దివ్యదర్శన ప్రాప్తిరస్తు !

pleasure ప్రీతి

* There is no pleasure without a tincture of bitter ness. వగరు గూడా ఒక రుచి. —Hafiz

వేపపువ్వు ఉగాది ఉల్లాసానికి చురుకు.

* The pleasure of your presence is mine.

మీ సన్నిధి మా పెన్నిధి.

practice సాధన

* Do not preach; practice. —Sai Baba

బోధనలు కావు, చేతలుకావాలి.

Practice makes a man perfect.

అభ్యాసము కూసువిద్య, అభ్యాసం **పరిపూర్ణ**తను కలుగజేస్తుంది.

prayer ప్రార్థన

* శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్।
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే॥
* శ్లో॥ అగజానన పద్మార్కం, గజానన మహర్నిశమ్।
అనేకదం తం భక్తానామ్ ఏకదంత ముపాస్మహే॥
* శ్లో॥ గురుర్బ్రహ్మా గురుర్విష్ణుర్గురుర్దేవో మహేశ్వరః
గురు స్సాక్షాత్పరం బ్రహ్మ తస్మై శ్రీ గురువే నమః
* చిత్తశుద్ధిలేని శివ పూజలేలరా విశ్వదాభిరామ వినురవేమ!
* జీవుని దెలియక వేఱుగ
దేవుని భ్రమదిరుగు నరుడు దేవుడు తలపన్
జీవుండని వివరించిన
భావింపగ ముక్తి బట్టబయలగు వేమా!
* శ్లో॥ మాతా చ పార్వతీదేవీ, పితాదేవో మహేశ్వరః।
బాంధవాః శివభక్తాశ్చ, స్వదేశో భువనత్రయమ్॥
* తల్లి పార్వతి యగు తండ్రియౌ శంభుడు
ప్రమథగణము లఖిల బంధు వితతి
తనకు పుట్టినిల్లు తనరి కైలాసము
విశ్వదాభిరామ వినుర వేమ!

వందే మాతరం

❋ వందేమాతరం వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం; వందేమాతరం
శుభ్ర జోత్స్నా పులకిత యామినీం
ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందేమాతరం. —బంకించంద్ర ఛటర్జీ

తాత్పర్యము: భూతమాతకు వందనం. మంచి నీటితో , తియ్యని పండ్లతో, చల్లనిగాలులతో, పచ్చని పైర్లతో విలసిల్లే భారతమాతకు వందనం. రాత్రులు తెల్లని వెన్నెలకాంతులతో పులకిస్తూ, పూలు విరబూసిన చెట్లతో శోభిస్తూ, ఆహ్లాదకరమైన నవ్వులతో, మధురమైన మాటలతో మాకు సుఖాలు కలిగిస్తూ, వరాలనిచ్చే భారతమాతకు వందనం.

❋ అసతోమా సద్గమయ తమసోమా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ.

Oh! Lord Lead us from untruth to truth,darkness to light. mortality to immortality.

❋ శ్లో. రశ్మి మంతం సముద్యంతం దేవాసుర నమస్కృతమ్
పూజయస్వ వివస్వంతం భాస్కరం భువనేశ్వరమ్.

May the lord Sun-god shining with a golden hue, Lord of the Universe, who is the bestower of Light, target of worship of all other Gods and Rakshasas shower His Divine grace and bright ness on our readers.

❋ Universal prayer

సర్వేజనా స్సుఖినో భవంతు. Let all people be happy.

సమస్త లోకా స్సుఖినో భవంతు.

Let all countries be happy.

* మాతృదేవో భవ పితృదేవో భవ ఆచార్య దేవో భవ అతిథి దేవోభవ! సర్వేమిత్ర బాంధవా స్సుఖినో భవంతు. లోకా స్సమస్తా స్సుఖినో భవన్తు.

precaution ముందు జాగ్రత

* Precaution is pre-caution.
* Precaution is better than cure.

ముందుజాగ్రత చికిత్స కన్నా మేలు.

predict రాబోవు సంగతులు చెప్పగలుగుట

* వానరాకడ ప్రాణంపోకడ ఎవరూ ఊహించలేరు.

Rainfall and life-exit– No one can predict.

prevention నివారణ

* Prevention is better than cure. నివారణ చికిత్స కన్నా మేలు.
* Vaccination is a preventive measure against dis ease. వ్యాధి నివారణకు టీకామందు.

pride గర్వం, మదం

* Pride goeth forth on horse back, and cometh back awalking.

problem సమస్య

* View a problem from various angles.

సమస్యను పెక్కు కోణాలనుంచి చూడు.

proverbs I సామెతలు

* Better bend than break. —Scottish proverb

తాడుతెగే దాకా లాగవద్దు. —స్కాటిష్ సామెత

* Open confession is good for the soul.

—Scottish proverb

పారపాటు యొక్క బాహ్య నివేదనము ఆత్మకు శాంతి కలుగజేస్తుంది.

—స్కాటిష్ సామెత

* There is no pillow so soft as a clear conscience.

—French proverb

స్వచ్ఛమైన అంతఃకరణము/ అంతరాత్మను మించిన ఆసరా మరొకటిలేదు. —ఫ్రెంచి సామెత

* Too many cooks spoil the broth.

—English proverb

వంటవాళ్ళు ఎక్కువైతే వంటకాలు బాగుండవు. చేతులు ఎక్కువపడితే చవి చస్తుంది. —ఇంగ్లీషు సామెత

* Even the lion has to defend himself against flies.

—German proverb

మృగరాజు కూడ మక్షికాలనుండి కాపాడుకోవాలి. —జర్మన్ సామెత

* Despair doubles our strength. —English proverb

క్షోభం శక్తిని ద్విగుణీకృతం చేస్తుంది. —ఇంగ్లీషు సామెత

* The nearer the bone, the sweeter the meat.

అస్థిమజ్జ అంగిటికి సిరి —English proverb

* A burnt child dreads /shuns the fire.

—English proverb

కాలిన పిల్లడు చిచ్చుకు భయపడుతాడు. —ఇంగ్లీషు సామెత

* The eyes believe themselves; the ears believe other people. —German proverb

కండ్లు వాటిని అవి నమ్ముకుంటాయి; కర్ణములు ఇంకొకరిని నమ్ముతాయి. —జర్మన్ సామెత

* None but a mule denies his family.

—Moroccan proverb

తనవారిని ఒల్లనివాడు పరమ మూర్ఖుడు. —మొరాక్కన్ సామెత

* A father is a banker provided by nature.

—French proverb

తండ్రి సృష్టికర్త ఇచ్చిన ధననిధి. —ఫ్రెంచి సామెత

* Gratitude is the heart's memory. —French proverb

  కృతజ్ఞత హృదయ స్పందన. —ఫ్రెంచి సామెత

* Habits are at first cobwebs, then cables. —Spanish proverb

  అలవాట్లు గోరంతవి కొండంతలవుతాయి. —స్పానిష్ సామెత

* Gray hair is a sign of age, not of wisdom. —Greek proverb

  నెరసిన వెంట్రుకలు వయసు ముదిరిన లక్షణం, కాని వివేకి యొక్క లక్షణం కాక పోవచ్చు. —గ్రీకు సామెత

* Haste makes waste. —English proverb

  తొందర వ్యర్థమునకు దారి తీస్తుంది. —ఇంగ్లీషు సామెత

* Make haste slowly. —Latin proverb

  ఆతురమును అరికట్టు తొందర తగ్గించు. —లాటిన్ సామెత

* Two heads are better than one. —English proverb

  ఒకటి కన్నా రెండు తలల ఆలోచన మేలు. —ఇంగ్లీషు సామెత

* He who has health has hope, and he who has hope has everything. —Arabian proverb

  ఆరోగ్యం ఉన్నవాడికి ఆశ ఉంటుంది, ఆశ ఉన్నవాడికి అన్నీ ఉంటాయి. —ఆరేబియన్ సామెత

* Clever father, clever daughter; clever mother, clever son. —Russian proverb

  నేర్పుగల తండ్రికి నేర్పుగల కుమార్తె; నేర్పుగల తల్లికి నేర్పు గల తనయుడు. —రష్యన్ సామెత

* Hope for the best, but prepare for the worst.

  కీడెంచి మేలెంచు. —English proverb

  క్షేమంకోరుకో, కాని కీడుకు సిద్ధమవు. —ఇంగ్లీషు సామెత

* You may lead a horse to water but you can't make him drink. —English proverb

గుఱ్ఱాన్ని నీళ్ళకుండి దగ్గరకు తీసుక వెళ్ళగలవుగాని దాని చేత నీరు తాగించలేవు. —ఇంగ్లీషు సామెత

* A good husband should be deaf and a good wife blind. —French proverb

అనువైన భర్త వినకుండా, అనువైన భార్య చూడకుండా ఉండాలి. —ఫ్రెంచి సామెత

* A deaf husband and a blind wife are always happy couple. —Danish proverb

చెవిటి మగడు గుడ్డి భార్య: వీరిది అన్యోన్య దాంపత్యం. —డెనిష్ సామెత

* You can't get blood out of a turnip. —English proverb

రక్తం అంత తేలికైన పణం కాదు.

* Many a true word is spoken in jest. —English proverb

అనేక సత్యములు హాస్యవచనములలో వెలువరింపబడవచ్చు.

పరిహసించేటప్పుడు సత్యం బయట పడుతుంది. —ఇంగ్లీషు సామెత

* If you lend, you either lose the money or gain an enemy. —Arabian proverb

అప్పిస్తే ఆ డబ్బు పోతుంది, లేదా శత్రువును ఏర్పరచుకుంటావు. —అరేబియన్ సామెత

* Like mother, like daughter. —English proverb

తల్లిలాంటి కూతురు. —ఇంగ్లీషు సామెత

* Like father, like son. —Latin proverb

తండ్రిలాంటి కొడుకు. —లాటిన్ సామెత

* From listening comes wisdom, and from speaking repentance. —Italian proverb

వినేవాడు వివేకి, వాగేవాడు పశ్చాత్తాపం పడుతాడు. —ఇటాలియన్ సామెత

* It is better for a woman to marry a man who loves her than a man she loves. —Arab proverb

స్త్రీ తను వలచిన వానిని గాకుండ తన్ను వలచిన వానిని పెండ్లాడుట శ్రేయస్కరము. —అరబ్ సామెత

* Weeping bride, laughing wife; laughing bride, weeping wife. —German proverb

ఏడ్చే పెళ్ళికూతురు నవ్వే భార్య; నవ్వే పెళ్ళికూతురు ఏడ్చే భార్య.

—జర్మన్ సామెత

* The woman cries before the wedding; the man afterward. —Polish proverb

స్త్రీ పెండ్లిముండు కంటతడి పెడ్తుంది; పురుషుడు పెండ్లితర్వాత.

—పోలిష్ సామెత

* An apple a day keeps the doctor away.

—English proverb

రోజుకొక ఆపిల్‌పండు ఆరోగ్యానికి శ్రేష్టం. —ఇంగ్లీషు సామెత

* Misery loves company. —English proverb

దుఃఖములో ఉన్న వాళ్ళకి తోడుకావాలి. —ఇంగ్లీషు సామెత

* Misfortunes always come in by a door that has been left open for them. —Czech proverb

దురదృష్టాలు చెప్పకుండా వస్తాయి. —జెక్ సామెత

* When I had money everyone called me brother.

—Polish proverb

నాకు డబ్బు ఉన్నప్పుడు అందరు అన్న అని పిలిచేవారు.

—పోలిష్ సామెత

* When money speaks the truth is silent.

—Russian proverb

ధనం ఏలితే సత్యం దాగుతుంది. —రష్యన్ సామెత

* If the mountain won't come to Mohammed, Mohammed must go to the mountain.

—English proverb

* Sticks and stones will break my bones, but names will never hurt me. —English proverb

కర్రలు, రాళ్ళు ఎముకలను విరగగొట్టాయి కాని తిట్లు ఏమి చేయలేవు.

—ఇంగ్లీషు సామెత

* Make hay while the sun shines. —English proverb

దీపం ఉండగా ఇల్లు చక్కబెట్టుకో. —ఇంగ్లీషు సామెత

* One man's meat is another's poison.

లోకోభిన్న రుచిః —English proverb

* A fool may ask more questions in an hour than a wise man can answer in seven years.

—English proverb

మూర్ఖుల ప్రశ్నల సమాధానాలు మేధావికి కష్టం.

* It is better to be safe than sorry.

—American proverb

చింతించటం చేరువకు రానీయకుండా సురక్షితంగా ఉండటం మంచిది. —అమెరికన్ సామెత

* Every man is the architect of his own fortune.

—English proverb

ప్రతివాడు తన భాగ్య(లక్ష్మి) రేఖను తనేచిత్రించుకోవాలి.

—ఇంగ్లీషు సామెత

* A man is a lion in his own cause.

—Scottish proverb

మనిషి తన స్వవిషయంలో సింహపరాక్రముడే.

—స్కాటిష్ సామెత

* Speech is silver; silence is golden.

—German proverb

మాట మంచిదే, మౌనం ఇంకా మంచిది. —జర్మన్ సామెత

* Still waters run deep. —English Proverb

1. మర్మం దాగి ఉంటుంది, జాగ్రత

* Never trouble trouble till trouble troubles you.

—American proverb

కష్టం అసహనమైతే తప్ప ఆ కష్టాన్ని కష్టపెట్ట వద్దు.

—అమెరికన్ సామెత

* He that seeks trouble always finds it.

—English proverb

కష్టం అనుకునేవాడి బ్రతుకు కష్టమే. —ఇంగ్లీషు సామెత

* It takes all sorts to make a world.

—English proverb

లోకోభిన్న రుచిః —ఇంగ్లీషు సామెత

* If wishes were horses, beggars might ride.

—English proverb

గుర్రం విలువ రౌతు మీద ఆధారపడి ఉంటుంది.

—ఇంగ్లీషు సామెత

* The game is not worth the candle.

—French proverb

* Think much, speak little, and write less.

—Italian proverb

ఆలోచన మెండు, మాట్లాడటం మితం, వ్రాయటం తక్కువ అభ్యసించాలి. —ఇటాలియన్ సామెత

* Two wrongs do not make a right.(In mathematics -x- = +) —English proverb

తప్పు తప్పే. —ఇంగ్లీషు సామెత

* Forty is the old age of youth; fifty is the youth of old age. —French proverb

నలభై యౌవనం ముదరటం; యాభై వృద్ధాప్యానికి యౌవనం.

—ఫ్రెంచి సామెత

* Never trouble trouble till trouble troubles you.

—American proverb

కష్టం అసహనమైతే తప్ప ఆ కష్టాన్ని కష్టపెట్ట వద్దు.

—అమెరికన్ సామెత

* He that seeks trouble always finds it.

—English proverb

కష్టం అనుకునేవాడి బ్రతుకు కష్టమే. —ఇంగ్లీషు సామెత

* It takes all sorts to make a world.

—English proverb

లోకోభిన్న రుచిః —ఇంగ్లీషు సామెత

* If wishes were horses, beggars might ride.

—English proverb

గుర్రం విలువ రౌతు మీద ఆధారపడి ఉంటుంది.

—ఇంగ్లీషు సామెత

* The game is not worth the candle.

—French proverb

* Think much, speak little, and write less.

—Italian proverb

ఆలోచన మెండు, మాట్లాడటం మితం, వ్రాయటం తక్కువ అభ్యసించాలి. —ఇటాలియన్ సామెత

* Two wrongs do not make a right.(In mathematics -x- = +) —English proverb

తప్పు తప్పే. —ఇంగ్లీషు సామెత

* Forty is the old age of youth; fifty is the youth of old age. —French proverb

నలభై యౌవనం ముదరటం; యాభై వృద్ధాప్యానికి యౌవనం.

—ఫ్రెంచి సామెత

* The noisiest drum has nothing in it but air.

—English proverb

చప్పుడు చేసే భేరీలో గాలి తప్ప మరేమీలేదు.

—ఇంగ్లీషు సామెత

* Vows made in storms are forgotten in calms.

—English proverb

కష్టాల్లో మొక్కుకున్న మొక్కు(బడు)లను సుఖాల్లో మరుస్తారు.

—ఇంగ్లీషు సామెత

* Good men must die; but death cannot kill their names. —An old proverb

మంచిమానవులు మరణించక తప్పదు; వారి పేరు మృత్యువు తుడిచివేయలేదు. వారు అమరులు. —ఒక పాత సామెత

* He who is guilty believes all men speak ill of him. —Italian proverb

అపరాధి అందరూ తన గురించి చెడ్డగా మాట్లాడుకుంటున్నారని అపోహ పడతాడు. —ఇటాలియన్ సామెత

* There are two great pleasures in gambling: win ing and losing. —French proverb

జూదంలో రెండు ఉల్లాసాలున్నాయి : గెలుపు, ఓటమి.

—ఫ్రెంచి సామెత

* Idleness is the nest where mischief lays its eggs.

—Proverb

సోమరితనం అనేగూట్లో కొంటెతనం గుడ్లు పెడ్తుంది. —సామెత

* Patience, and the mulberry leaf becomes a silk gown. —Chinese proverb

సహనం, పట్టుపురుగుఆకు మేళవించినయడల సిల్క్‌గౌను రూపొందుతుంది. —చైనీస్ సామెత

* You are what you eat. —An old proverb

తనువు రూపం తిండి ప్రభావం. వపురా ఖ్యాతి భోజనమ్.

—ఒక పాత సామెత

* గోరంతదీపం కొండంత వెలుగు. —తెలుగు సామెత
* Opportunity makes the thief. —English proverb

  పరిస్థితి ఒకవ్యక్తిని దొంగగా మార్చవచ్చు. —ఇంగ్లీషు సామెత
* They who sow in tears shall reap in joy.

  కష్టే ఫలీ. —English proverb
* Slow and steady wins the race.

  నిదానమే ప్రధానము.
* Christmas comes but once a year.

  సంక్రాంతి సాలున కొకసారే.
* Time and tide wait for none.

  కాలం, ప్రవాహం ఎవరి కొరకు ఆగవు.
* Every tide has its ebb. 1.ఆటూ పోటూ - రెండూ భరించాలి.

  2. పెరుగుట విరుగుట కొరకే. (Lifco Dictionary)
* Make hay while the sun shines.
  Strike the iron when it is hot.

  దీపం ఉండగానే ఇల్లు చక్కబొట్టుకో.

  గాలి వీచినప్పుడే తూర్పార పట్టుకో.
* A stitch in time saves nine.

  సమయానికి తగు జాగ్రత్త తీసుకో.
* As is the king so are the subjects.

  యథారాజా తథాప్రజా.
* Empty vessels make much noise.

  నిండుకుండ తొణకదు.

  అన్నీ ఉన్న విస్తరి అణగి మణగి పడి ఉంటుంది; ఏమిలేని విస్తరి ఎగిరి ఎగిరి పడుతుంది.

* Distance lends enchantment to view.
  దూరపు కొండలు నునుపు.
* The face is the index of the mind.
  ముఖము భావసూచకము.
* Do in Rome as Romans do.
  నలుగురితో పాటు నారాయణ.
* Money makes many things. ధనమూలమిదం జగత్.
* కంచే చేను మేస్తే.....
  When the fence eats away the crop, how can the crop be protected ?
* All is well that ends well. ఆది అంతమునకు నాంది.
  తుది సౌఖ్యం వాంఛనీయం.
* Many a slip between the cup and lip.
  చేతి కందినది నోటికి అందుట లేదు.
* All that glitters is not gold.
  మెరిసేదంతా బంగారం కాదు.
* You can't have the cake and eat it too.
  భక్షించిన తర్వాత భక్ష్యము ఏమి ఉంటుంది?
* Casting pearls before swine.
  పంది బురద మెచ్చు పన్నీరు మెచ్చునా? పందికేమి తెలియు పన్నీటి ;
* Misfortunes never come single.
  గడ్డు సమస్యలు/ కష్టాలు ఒకటిగ రావు.
* Man proposes God disposes.
  తానొకటి తలచిన దైవమొకటి తలచును.
* Birds of the same feather flock together.
  దొర దొరల్లోకి పోతాడు, దొంగ దొంగల్లో చేర్తాడు.

* Faults are thick when love is thin.

ప్రేమ కరవైతే తప్పులకు తావు జాస్తి.

proverbs II సామెతలు

* తగుదునమ్మా... ఏదో సామెత చెప్పినట్లు.
* అరటిపండు వలిచి చేతిలో పెట్టినట్లు.
* సామెత లేని మాట–ఆమెతలేని ఇల్లు.
* మనిషికి మాటే అలంకారము మాటకు సామెతే ఆభరణం.
* మనిషికి ఒక మాట గొడ్డుకి ఒక దెబ్బ.
* పదిమంది నడచింది బాట; నలుగురితో పాటు నారాయణ.
* చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్నట్లు.
* జోగిజోగి రాసుకుంటే బూడిద రాలినట్లు.
* పేరుగొప్ప ఊరుదిబ్బ.
* ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీరు తాగించినట్లు.
* దీని భావమేమి తిరుమలేశ?
* కారణం లేకుండా కార్యం ఉండదు.
* నిజం నిలకడ మీద తెలుస్తుంది.
* తీగెకు/చెట్టుకు కాయ బరువా ? * నిమ్మకు నీరెత్తినట్లు.
* మంత్రాలకు చింతకాయలు రాల్తాయా.
* చల్లకొచ్చి ముంత దాచుకున్నట్లు.
* పరోపకారమ్ ఇదం శరీరమ్.
* పూజకన్నా బుద్ధి—మాట కన్నా మనసు ప్రధానం.
* పూజకొద్దీ పురుషుడు ; కేశములకొద్దీ కొప్పు.
* గోరంత దీపంబు కొండంత వెలుగు.
* శనగలు తింటూ ఆముదాలు చేతిలో పెడతారు.
* గోరుచుట్టు మీద రోకలిపోటు.
* చదువుల సరస్వతులు.

* కష్టే ఫలీ. శ్రమే ఫలీ—శ్రమ ఏవ జయతే.
* బూడిదలో పోసిన పన్నీరు.
* ఎక్కడ వేసిన గొంగళి అక్కడే.
* దరిద్రుడి పెండ్లికి వడగండ్లవాన.
* కష్టాలు కలకాలం కాపురం ఉండవు.

  Even this passes away.

* రొట్టె విరిగి నేతిలో పడ్డట్లు.
* అమావాస్య తరువాత పూర్ణిమ రాదా.
* నోరు మంచిదయితే ఊరు మంచిదవుతుంది.
* అక్కరకు వచ్చినవాడే అయినవాడు.

  A friend in need is a friend indeed, i.e. in deed.

* పచ్చగా ఉంటే పదిమంది చుట్టాలు.
* ముంజేతి కంకణానికి అద్దమెందుకు
* ఏ ఎండకా గొడుగు పట్టాలి.
* నవ్విన నాప చేనే పండుతుంది.
* ఆహారం పట్ల వ్యవహారం పట్ల మొగమాటం పనికిరాదు.
* ఇంట గెలిచి రచ్చ గెలువు.
* అరచేతిలో వైకుంఠం చూపించినట్లు.

* సతి లేని పతి వెలలేని రాయి/ నాణెము.

  No life without a wife.

* ఆడదాని నోట్లో నువ్వుగింజ నానదు/దాగదు.
* వృద్ధనారీ పతివ్రత.
* తలలు బోడులైన తలపులు బోడులగానా!
* స్త్రీ అబలగాదు సబల; స్త్రీ సుకుమారి.
* స్త్రీ కి సిగ్గే అలంకారం; అహంకారం గూడాను.

* కవితకు మెప్పు కాంతకు కొప్పు .
* జుట్టు ఉన్నమ్మ ఏ కొప్పైనా పెట్టవచ్చు, ఆ కొప్పు ఎటుతిప్పిన అందమే.
* ఎంతవారైనా కాంతాదాసులే.
* ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే.
* ఇంటి కళ ఇల్లాలే చెబుతుంది.
* గాజులచెయ్యి గలగలలాడితే ఇల్లు కలకలలాడుతుంది.
* తల్లిని నమ్మినవాడు ధరణిని నమ్మినవాడు చెడడు.
* చిన్నప్పుడు తల్లి చూడవలె—పెద్దయినాక పెండ్లాము చూడవలె.
* చద్దికూడు తిన్నమ్మ మగని ఆకలి ఎరుగదు/ఎరుగనట్లు.
* ఆడపిల్ల పుట్టినప్పుడే ఆదరువు పుడుతుంది, పుట్టినిల్లు మెట్టిన ఇల్లు-ఈ రెండింటిని ఉద్ధరించేది స్త్రీమూర్తియే.
* ఇల్లాలిచదువు ఇంటికి వెలుగు.

పెళ్ళి

* సృష్టికి జాతి సంరక్షణ ప్రథమ/ ప్రధాన ధ్యేయం.
* బ్రహ్మచారి ముదిరినా బెండకాయ ముదిరినా పనికిరాదు.
* వియ్యానికైనా కయ్యానికైనా సమత ఉండాలి.
* ఆలు లేత నారు ముదురు కావాలి.
* కాకి ముక్కుకు దొండపండు.
* పరిణయం దైవ నిర్ణయం.

  Marriages are made in Heaven.
* కక్కొచ్చినా కళ్యాణం వచ్చినా ఆగదు.
* విఘ్నేశ్వరుడి పెళ్ళికి వేయి విఘ్నాలు.
* గతికితే అతకదు.
* దేవుడి పెళ్ళికి అందరూ పెద్దలే.
* ఊళ్ళో పెళ్ళయితే కుక్కలకు హడావిడి.
* ఢిల్లీ పాదుషా కూతురైనా పెళ్ళికొడుకుకు లోకువే.

* అచ్చమ్మ పెళ్ళిలో బుచ్చమ్మ శోభనం.
* ఆయెనమ్మా పెళ్ళి అణిగె నమ్మారంధి.
* నిత్యకళ్యాణం పచ్చతోరణం.
* ఇల్లుకట్టిచూడు, పెళ్ళిచేసిచూడు, పాతకారు కొనిచూడు, పుస్తకం పబ్లిష్ చేసిచూడు.

ల్లుడు

* అల్లుడు పదో గ్రహం. జామాతా దశమగ్రహః
* అల్లుడికి అత్తాశ గొడ్డుకు దూడాశ.
* అంగట్లో అన్నీ ఉన్నాయి కాని అల్లుడి నోట్లో శని ఉన్నది.
* అల్లుడికి బెట్టు, ఇల్లాలికి గుట్టు(ఉండాలి).
* అల్లుడితో భోజనం కొడుకుతో చదువు(కోరుకో).

త్త–కోడలు

* అత్తింటి కాపురం కత్తిమీద సాము.
* అత్తవారిల్లంటే కత్తుల బోను.
* అత్తా ఒక ఇంటి కోడలే. కోడలు కొన్నాళ్ళకు అత్తకాబోతున్నది.
* ముందు ఉన్న పండ్ల కంటే వెనుక వచ్చిన కొమ్ములువాడి.
* అత్తపెట్టే ఆరళ్ళు కనపడుతవి కాని– కోడలు చేసే కొంటె పనులు కనపడవు.
* అత్త మీద కోపం దుత్తమీద చూపినట్లు.

ర్త

* భరించే వాడు భర్త..
* ఊళ్ళేలే కొడుకు కన్నా ఉపాదానము ఎత్తుకునే మొగుడు మేలు.
* కాడిని మోసే వాడికి తెలుసు బరువు.
* భర్త బడాయి భార్య మీదనే. మొగుడి/ ఆయనబడాయి ఆలిమీద.
* చనువు చేపిన ఆలు చంకనెక్కు.

❋ ఆలికి అన్నం పెట్టడం ఊరికి ఉపకారమా.

❋ బుద్ధి కొద్దీ రాత పుణ్యం కొద్దీ పురుషుడు.

పిల్లలు

❋ మూడు ముళ్ళు పడగానే ఒడినిండాలని అనుకోవడం సహజం.

❋ ఈఏడాదిలో ఇద్దరూ ఒకటైతే మరుఏడాదిలో ముగ్గురు అవాలి.

❋ సుతులు లేని వారికి గతులు లేవు.

❋ కడుపున పుట్టిన బిడ్డ కొంగుకు కట్టిన రూక.

❋ తీగెకు కాయ బరువా, పండ్లు చెట్లకు భారమా.

❋ ఎవరి బిడ్డ వారికి ముద్దు. కాకి పిల్ల కాకికి ముద్దు.

❋ పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది.

సంసారం

❋ ఇలు అలకంగానే పండుగ కాదు.

❋ పసిపిల్లలు, త్రాగుబోతులు నిజం చెప్తారు.

❋ కొరివి పెట్టేవాడు కొడుకు.

❋ అమ్మ అయినా అడగందే పెట్టదు.

❋ సంసారం ఒక సాగరం.

❋ మబ్బుల్లా కమ్ముకొచ్చిన అపార్థాలు మంచులా కరిగిపోవాలి.

❋ సంసారాన్ని స్వర్గం చేసుకోవాలి.

❋ ఆలి కోరినకోక అంతరిక్షపునౌక.

❋ ఆలుమగల మధ్య కలహం అద్దంమోద ఆవగింజతంతు.

❋ పడుగు పేక కలిస్తే గుడ్డ— ఆలుమగలు కలిస్తే ఇల్లు.
మొగుడు(పెనిమిటి) /నాథుడు/ మినిష్టరు(పాలకుడు,ప్రభువు)మోద
ఎద్దేవా సామెత:

❋ కట్టుకున్నదానికి కట్టుడు చీర తేలేడు గాని పక్కింటి దానికి పట్టు చీర తెచ్చినట్లు.

సంతుడు

* నారు పోసినవాడు నీరు పోయకమానడు.
* కొండంత దేవునికి కొండంత పత్రి పెట్టగలమా.
* ఉండ్రాళ్ళ మీద భక్తా విఘ్నేశ్వరుడి మీద భక్తా.
* దృష్టి దేవుడి మీద చిత్తం చెప్పుల మీద.
* వ్రతం చెడ్డా ఫలం దక్కవలె.
* తాను ఒకటి తలిస్తే దైవము ఇంకొకటి తలిచినట్లు.
* దేవుడు వరమిచ్చినా పూజారి వరమీయడు.

ం

* డబ్బు లేని వాడు డుబ్బుకు కొరగాడు.
* పైసాలో పరమాత్ముడున్నాడు.
* రూకలేని వాడు భువిలో కాసుకు కొరగాడు.
* రూకలేక పోతే కాటికి గూడ కొరగాడు.
* రూపాయే దైవము రా, రూపాయే లోకము రా.
* ధనమూలమిదం జగత్.
* విత్తంకొద్దీ విభవము—(విద్యకొద్దీ వినయము; కేశములకొద్ది కొప్పు)
* దమ్మిడీ ఆదా లేదు— క్షణం తీరిక లేదు.
* డబ్బుకు కాలానికి లంకె. Time is money.
* సంపదలో మరపులు ఆపదలో అరుపులు.
* సొమ్ము ఒకడిది సోకు ఒకడిది.

ఆకలి—ఆహారం

* ఆకలి రుచి ఎరుగదు— నిద్ర సుఖమెరుగదు.
* ఏ పూజ తప్పినా పొట్ట పూజ తప్పదు.
* తింటేఆయాసం తినకుంటే నీరసం.
* తింటే కదలలేను— తినకుంటే మెదలలేను.
* కూటికోసం కోటి విద్యలు.

* ఏ పాటు తప్పినా సాపాటు తప్పదు.
* పొరుగింటి పుల్లకూర రుచి.
* జిహ్వాకొక రుచి పుఱ్ఱెకొక బుద్ధి.
* తింటే గారెలు తినాలి— వింటే భారతం వినాలి.
* ఆకలి ఆరోగ్యసూచకం.
* ఏడుమెతుకులు తింటే ఏనుగంత శక్తి వస్తుంది.
* తిండికి ఏనుగ పనికి పీనుగ.
* మందగిరి మాంసగిరి కావలెను.

రోగాలు— మందులు—వైద్యాలు

* ఆరోగ్యమే మహాభాగ్యం. Health is wealth.
* కాని ఈ రోజుల్లో మహాభాగ్యముంటేనే ఆరోగ్యం (గుండె ఆపరేషన్‌కు లక్ష రూపాయిలు)
  Now-a- days Wealth is health (in these days of heart surgery)
* రాయి వంటి మనిషికి ఏ రుగ్మతైనా రావచ్చు.
* రాగం లేని వాడు రోగంరాని వాడు లేడు.
* కమ్మని రోగాలు తియ్యనిమందులు.
* రోగం రట్టు కాపురం గుట్టు.
* జరుగుబాటు ఉంటే జ్వరం అంత సుఖం లేదు.
* రోగికి బక్క కోపం.
* యోగికి, రోగికి, భోగికి నిద్రలేదు(ఇది మా డాక్టర్లకు నిత్యానుభవం)
* పడిశం పది రోగాలపెట్టు.
* వ్యాధికి మందుగాని విధికి మందా!
* కుదిర్చినదే వైద్యం మాన్పినదే మందు.
* పెరటి చెట్టు వైద్యానికి పనికిరాదా?

విధి-కర్మ

* విధి వ్రాసిన వ్రాలు ప్రకారమే జరుగుతుంది.
* శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు.
* కానున్నది కాకమానదు — రానున్నది రాకమానదు.
* వెన్న తీయబోయేటప్పటికి కప్పం విరిగినట్లు.
* అదృష్టవంతుణ్ణి చెరిపే వారులేరు — దురదృష్టవంతుణ్ణి బాగుపరచేవారూ లేరు.
* చేసుకున్నవారికి చేసుకున్నంత మహాదేవ.
* కలిమి లేములు కావడి కుండలు.
* బండ్లు ఓడలగును — ఓడలు బండ్లగును.
* రామేశ్వరం పోయినా శనేశ్వరం తప్పిందికాదు.
* తప్పించుకు తిరుగు వాడు ధన్యుడు సుమతీ!
* ఎక్కడికి పోయినా ఏలినాటి శని తప్పదు.
* తంతే బూరెల గంపలో పడ్డట్లు.
* తంతే గారెల బుట్టలో పడ్డట్లు.

మరణం

* పుట్టుట గిట్టుట కొరకే.
* వానరాకడ ప్రాణంపోకడ ఎవ్వరెరుగుదురు?
* ఎంతపండినా కూటికే ఎంత ఉండినా కాటికే.
* నిన్న చస్తే ఇవ్వాళ్ళటికి రెండు. ఇవాళ్ళచస్తే రేపటికిరెండు.
* నిన్న ఉన్నవాడు నేడులేడు.
* చావుకబురు చల్లగాచెప్పమన్నారు.
* నీతో వచ్చేది నీ మంచితనమే.
* కాటి దగ్గర మాటలు కూటి దగ్గర ఉండవు.
* మరణం మృత్యుదేవత పిలుపు.

q

quarrel ఘర్షణ

* When one will not, two cannot quarrel.
  ఒకరు ఘర్షణకు దిగకపోతే, ఇద్దరు ఎలా పోట్లాడుకోగలరు?

—Brahma Kumars

question ప్రశ్న

* Question is not the answer for a question.
  ప్రశ్నకు ప్రశ్న జవాబుకాదు.
  పృచ్ఛకులు ' అవధానము' నకు జీవం పోసేవాళ్లు.

ueue క్యూ

* Forming a queue is a self - imposed discipline.
  క్యూ/ వరుస ఏర్పరచుకొనడం తమకుతాము విధించకున్న క్రమశిక్షణ.
* Queue up for a ride in bus. బస్సు ప్రయాణీకులు బస్సు ఎక్కేముందు క్యూ/వరుస పాటించాలి.
* Queue for cremation, too. శవదహనానికి గూడ క్యూ.

uiz క్విజ్

* Which among the following two statements was made by Satya — Sai Baba.
  Love is God. God is love. (Love is God)
* Which among the following two statements was made by Mahatma Gandhi?
  Truth is God. God is Truth (Truth is God)

పొడుపు కథలు

* తెల్లటి పొలంలో, నల్లటి విత్తనాలు
  చేత్తో చల్లుతారు, నోట్తో ఏరుతారు (అక్షరాలు)
* కాటుక రంగు— కమలము హంగు
  విప్పిన పొంగు— ముడిచిన క్రుంగు (గొడుగు)

❋ తొండమున్నా ఏనుగగాదు, రెక్కలున్నా పక్షిగాదు
ఆరుకాళ్ళ చీమ గాదు, కోకయున్నను సీతగాదు (సీతాకోక చిలుక)

❋ నిగ నిగలాడే నిర్మల వస్తువు
ఘుమ ఘుమలాడే గుమ్మగు వస్తువు,
భుగ భుగమండే పరిమళ వస్తువు,
నీటికి నానదు, గాలికి కరుగు, నిప్పుకు మండు (కర్పూరం)

❋ జీడివారి కోడలూ సిరిగలవారికి ఆడపడుచూ
వయస్సులో కులికే వయ్యారీ వైశాఖమాసంలో వస్తుంది
(మామిడిపండు)

❋ పండుగాని పండు (విభూతి పండు)
పువ్వుగాని పువ్వు (కుంకుమ పువ్వు)
కట్టగాని కట్ట (జీల కట్ట)
గొడుగు గాని గొడుగు(కుక్క గొడుగు)

❋ ఏ రాయి వద్దన్నా ఆరాయి కావాలి
ఇది మన జీవితానికి ముఖ్యం (ఉప్పురాయి)

❋ రాజావారి తోటలో రోజాపూలు. చూసే వారేగాని
కోసేవారు లేరు. (నక్షత్రాలు)

❋ వేయి కళ్ళ పులి ఏట్లో వేటాడ బోయింది. (వల)

❋ ముక్కు మీదకెక్కు ముందరి చెవులు నొక్కు
టక్కుల నిక్కుల టెక్కూ జారిందంటే పుటుక్కూ (కళ్ళ జోడు)

❋ ఆ.వె. తండ్రి కొడుకు లొక్క తరుణిని రమియింప
పుత్రు లిద్ద రొంది పోరు గలుగ
నొకని జంపి రాజ్య మొకని కిచ్చిన ప్రభు
వాతడిచ్చు మాకు నఖిల సిరులు.

సూర్యుడు, యముడు—వీరు తండ్రీ కొడుకులు. వీరు కుంతీదేవిని పొందగా కర్ణుడు, ధర్మరాజు కలిగారు. యుద్ధంలో కర్ణుని చంపించి

ధర్మరాజుకు రాజ్యమిప్పించిన ప్రభువు శ్రీకృష్ణుడు. ఆయన మాక అఖిల సిరులు ఇచ్చుగాక!

quotations ఉద్ధారములు

* Behind every argument is someone's ignorance

—Graffiti, *Deccan Chronic*

* We are more inclined to hate one another for points on which we differ, than to love one another for points on which we agree.

—Charles Caleb Coton

* Where there is an open mind there will always be a frontier.

—Charles F Kettering

* We are not permitted to choose the frame of our destiny. But what we put into it is ours.

—Dag Hammarskjold

విధిత్రాతను దిద్దలేము, కాని మనవిధిని దిద్దగలం.

—డేగ్ హమ్మార్స్కోల్డ్

* Nine-tenths of wisdom is being wise in time.

సమయస్ఫూర్తియే వివేకం.

—Theodore Roosevelt

* A critic is a necessary evil and criticism is an evil necessity.

—Carolyn Wells

సమాజంలో విమర్శించేవారు ఉండటం తప్పదు; విమర్శ తప్పని సరి ప్రతిబంధకం.

* The robbed that smiles steals something from the thief.

—William Shakespeare

* Divide and rule, a sound motto. Unite and lead, a better one.

—Johann Wolfgang von Goethe

* Words are like water—the assumption being that it moves in any direction.

—Bernard Malamud

* Trust the friends today as if they will be enemies tomorrow.
—Baltasar Gracian

* Butter wouldn't melt in her mouth.
—Author not known—Commented by Lewis C. Henry

అమాయికంగా అగపడుట, నిజంగా అమాయికత్వంగా ఉండకపోయినా.

* To die is poignantly bitter, but the idea of having to die without having lived is unbearable.
—Erich Fromm

* Hope has as many lives as a cat or a king.
—Henry Wadsworth Longfellow

* People are trapped in history and history is trapped in them.

ప్రజలు చరిత్రలో మరుగుపడి ఉన్నారు, చరిత్ర ప్రజల్లో మరుగుపడియున్నది.

* A ruler who does not help his friend or harm his enemy is useless.
—Sir Omar Hyat Khan Tiwana

* I am ashamed at myself for not following my conscience.
—A.R Antulay

అంతఃకరణశుద్ధి అన్ని వేళలా కాపాడుతుంది.

* Even if God came to Earth and did business, he will avoid paying tax.
—Finance Minister P. Chidambaram

* Give your son a fish ... he eats today.
Teach him how to fish ... he eats every day.
—Pennar

* When the rich wage war it is the poor who die.
—Jean-Paul Sartre

మేధావులు యుద్ధం చేస్తే దురదృష్టవంతులు ఆహుతి అవుతారు.

* There is not anything in the world so much abused

as this sentence: Let public safety be the supreme law. —John Selden

* *Give them through our hands, this day their daily bread and by our understanding love, peace and joy.* — the *Bible*

* Defer not till tomorrow, to be wise. Tomorrow's Sun to thee may never rise.

--William Congreve

ఏపనినీ రేపటికి వాయిదా వేయవద్దు. రేపు అనే రోజు నీకు రాదేమో.

* One who can not appreciate a good dinner can hardly be expected to appreciate anything else.

—Dr. Samuel Johnson

విందు భోజనంలోని సుఖం తెలుసుకోలేనివాడు దేనినీ తెలుసు కోలేడు.

* No man can exist without pleasure.

ఉల్లాసం కోరని జీవి ఉండడు. —St. Thomas Aquinas

* In the face of an obstacle which is impossible to overcome, stubbornness is stupid.

—Simone De Beauvoir

అసహాయ స్థితిలో మూర్ఖత్వం అవివేకం.

* The difference between rich and poor is that the poor do everything with their own hands and the rich hire hands to do things. —Betly Smith

ఉన్నవాళ్ళు బీదవాళ్ళ చేత చేయిస్తారు; బీదలకు తమకు తామే సాయం.

* Men are convinced of your arguments, your sincerity and the seriousness of your efforts only by your death. —Albert Camus

* And what a delight it is to make friends with some

one you have despised! —Colette

అయిష్టానికి విరుగుడు స్నేహితం.

* They who'll play with cats must expect to be scratched. —Miguel de Cervantes

* Make the most of all that comes and the least of all that goes. —Sara Teasdale

వచ్చేదాన్నంతా రాబట్టుకో, పోయేదాన్ని పోనీ.

* "The Japanese are" according to an English authority on Japanese humour, " like the ancient Indians in their animism, the ancient Greeks in their polytheism, the Romans in their bureaucracy, the Chinese in their acceptance of fate, the Germans in their sentimentality, the Spanish in the value they set upon their honour, the French in their politeness, the Amercans in a certain mercurial quality, the ancient Mexicans in their sadism, the Italians in the love of life, and the English in their love of nature." —P.S. Sharma

* What counts is not necessarily the size of the dog in the fight–but the size of the fight in the dog.

—Dwight D Eisenhower

* Faith, hope and love –of the three love important Diana is love.

—Archbishop of Canterbury, *The Funeral of Diana*, 1997

* Ask not what your country can do for you. Ask yourself what you can do for your country.

— John F. Kennedy

* The best way to predict the future, is to create it yourself. —*Time magazine on HCL*, 1997

* The real fault is to have faults and not amend them.
  తప్పులను సరిదిద్దు కొనకపోవటమే పెద్ద తప్పు. —Confucius
* Experience is the name everyone gives to their mistakes. —Oscar Wilde

  అనుభవం అనేది తమ తప్పుల పట్టిక యొక్క సింహావలోకనం.
* Genius is one percent inspiration and ninety -nine percent perspiration. —Thomas Edison
* Woman: the peg on which the wit hangs his jest, the preacher his text, the cynic his grouch and the sinner his justification. —Helen Rowland

r

religion మతం

* There is only one religion–the religion of Love.
  ఒకే మతం–అదే ప్రేమ మతం. —Sai Baba

remembrance స్మరణము

* Both birthday and dealthday are celebrated for Mahatma.Flowers, fruits and food form part of the offering.His figure is garlanded on his birthday (జయంతి),his statue is garlanded on the deathday (వర్ధంతి); fruits distributed to patients in hospitals, food is offered to the poor.

  మహాత్మునికి జయంతి, వర్ధంతి రెండూ జరుపుతూ ఉంటారు. పూలు, పండ్లు, అన్నం ఈ రెండింటిలో చోటుచేసుకుంటాయి అనగా పూలతో ఆయనపుట్టిన రోజున గౌరవిస్తారు.విగ్రహాలను వర్ధంతినాడు అలంకరిస్తారు, ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంచిపెడతారు,ఊళ్ళో అన్నదానం చేస్తారు.

respect మర్యాద, గౌరవం

* Give respect, take respect.
  మర్యాద ఇచ్చి మర్యాద పుచ్చుకో.
* Be courteous –then others will bestow courtesy on you.
  మర్యాద/సరసము గాఉండు – ఇతరులు నీవైపు మర్యాద ప్రదర్శిస్తారు.
* In all respects keep giving respect.
  ఎల్లవేళలా అందరికీ గౌరవం ఇవ్వాలి. –Brahma Kumaris
* The best way to take respect is first to give respect.
  మర్యాద పుచ్చుకోవాలంటే/ఆశించాలంటే ముందు మర్యాద ఇవ్వాలి.
* దేహో దేవాలయః ప్రోక్తో : దేహమే దేవాలయమని చెప్పబడుచున్నది.
  Respect the body as a temple.
* శరీరాన్ని రోగమందిరం చేయవద్దు.
  Don't make the body a den of diseases.

retirement పదవీవిరమణ

* Retires gracefully.
* On the eve of retirement.
* Laid down office.
* One should retyre his limbs, not retire.

rhyme యమకము, ప్రాసము

Nursery Rhymes

* "What is your fortune, my pretty maid?"
  "My face is my fortune, sir," she said.
* Twinkle, twinkle, little star!
  How I wonder what you are,
  Up above the world so high,
  Like a diamond in the sky!

—Anne Taylor, *Rhymes for the Nursery*

❋ Sticks and stones may break my bones,
But words can never harm me.

—Old English Rhyme

❋ Lucy Locket lost her pocket,
Kitty Fisher found it,
Not a penny was there in it,
Only ribbon round it.

❋ Ring-a-ring O' roses,
A pocket full of posies
Hush-a, Hush-a, we all fall down.

❋ Baa, baa, black sheep, have you any wool ?
Yes sir, yes sir, three bags full,
One for the master, and one for the dame,
And one for the little boy that lives down the lane.

❋ One, two, three, four, five,
Once I caught a fish alive;
Six, seven, eight, nine, ten,
Then I let it go again.

❋ Jack and Jill
Went up the hill,
To fetch a pail of water;
Jack fell down,
And broke his crown,
And Jill came tumbling after.

❋ Ding, dong, bell
Pussy's in the well.
Who put her in ?
Little Tommy Thin.
Who pulled her out?
Little Tommy Stout.

riddles చిక్కు ప్రశ్నలు

* It has no teeth but it bites. What is it? [Shoe]
* If you take out one from nine, it makes ten. How is it possible?
  [Take Roman number IX ; if you take out one from it, it makes ten]
* It is placed on the table. It is cut and distrib uted amongst the players. But it is not edible. What is it? [playing card]
* Why is 'T' called an island?
  [Because it is in the midst of WATER]

righteousness శుద్ధాత్మ, మంచితనం

* If we safeguard Righteousness, it will, in its turn, safeguard us. —Sai Baba

  శుద్ధాత్మ కలిగి ఉంటే రక్షణ కలదు.

rights హక్కులు

* మగవారితొ పాటు మగువలకు గూడా సమానమైన హక్కులు కల్పించాలి. —యన్.టి.రామారావు

  Women should be provided equal rights as men.
* People should not be conscious of their rights alone, but of their reponsibilities too.

  —Babu Rajendra Prasad, President of India

  ప్రజలు హక్కుల కోసమే పోరాడటంకాదు బాధ్యతలు తెలుసుకోవాలి.

s S

safe సురక్షితం, క్షేమం

* The trodden path is the safest. —Legal Maxim

  నలుగురు తొక్కిన బాట నిర్భయమైన బాట.

* Safety gets precedence over hurry.
  పరుగు కంటె పదిలం ప్రధానం.
* Safety week. భద్రత వారోత్సవాలు.

saint ఋషి, సిద్ధుడు

* Saint abroad, and a devil at home.

—Bunyan, *Pilgrim's Progress*

ఇంట్లో ఈగల మోత, బయట పల్లకీల మోత.

salutations దండములు, అభివందనములు

* నమస్కారములు, నమస్కృతులు.
* Salutations, obeisance.
  వందనము, వందనసమర్పణ. నమస్సుమాంజలి.

Sankranti సంక్రాంతి

* Sankranti greetings. సంక్రాంతి శుభాకాంక్షలు.
* Happy Sankranti. శుభ సంక్రాంతి, సంక్రాంతి సంబరం.
  Bhogi, Pongal greetings. భోగిపండుగ భోగములు.

sayings సూక్తులు

* Two minuses make one plus
  but two wrongs don't make a right.
  − x − = + కాని రెండు తప్పులు ఒక ఒప్పుగాదు.
* Give vent to one's spleen ఆవేశం బయల్పరచుట.
* To lose one's temper. కోపము తెచ్చుకొను.
* The horoscope is a horror-scope for somebody.
  కొందరికి జాతకం అంటే భీతిఉత్పాదకము.
* Desperate situations call for desperate remedies.
  కఠోర పరిస్థితుల్లో కఠిన చర్యలు.
* Familiarity breeds contempt.

అతివినయం ధూర్తలక్షణం.

అతిచనువు ద్వేషకారణముకాగలదు.

* A gentleman is a man who can disagree without being disagreeable.

అహితముగా ఉండకుండా భిన్నాభిప్రాయము వెలిబుచ్చువాడే పెద్ద మనిషి.

* God helps those who help themselves.

స్వయంకృషి సలుపువారు దైవసాన్నిధ్యంలో ఉంటారు.

* Necessity has no law. ఆవశ్యకతకు చట్టంలేదు.

* An optimist sees an opportunity in every calamity; a pessimist sees a calamity in every opportunity.

ఆశావాది ప్రతి ఆపదను అవకాశంగా భావిస్తాడు; నిరాశావాది ప్రతి అవకాశంలోని ఆపదేగ్రహిస్తాడు.

* A pessimist will remark "Ah ! the glass is half empty, it is my bad luck " ; while an optimist gets satisfied saying "O.K. the glass is half full, let us enjoy."

గ్లాసు సగం ఖాళీగా ఉంటే, "నా దురదృష్టం" అని వాపోతాడు నిరాశావాది; " గ్లాసు సగం నిండి ఉందికదా, తాగి మజా చేస్తాను" అని తృప్తిపడ్తాడు ఆశాజీవి.

* Have a place for everything and have everything in its place.

ప్రతి వస్తువు తీసిన చోటే పెట్టాలి, అనువైన చోట ఉంచాలి.

* Man endures pain as an undeserved punishment; woman accepts it as a natural heritage.

పురుషుడు బాధను అయుక్త శిక్షగా భావించి ఓర్చుకుంటాడు కాని స్త్రీకి (పురిటి) నొప్పులు సహజ **అనుభవమే కదా**.

* Rome was not built in a day.
* There is a skeleton in every house.

  ప్రతి ఇంటిలో ఒక లొసుగు ఉంటుంది.
* Empty vessels make more noise.

  1. అన్నీ వున్న విస్తరి అణగి మణగి పడి ఉంటుంది. ఏమి లేని విస్తరి ఎగిరి ఎగిరి పడుతుంది.

  2.ఖాళీపాత్రలు ఎక్కువ శబ్దం చేస్తాయి.
* You cannot teach old dogs new tricks.

  తర్ఫీదు పొందిన కుక్కలకు నూతన యుక్తులు బోధించలేవు.
* We are here today and gone tomorrow.

  మనమంతా ఇవ్వాళ్ళ ఉండి రేపు పోయే వాళ్ళం.
* Walls have ears. ఇతరులు వింటారు, జాగ్రత.
* Nature, the best healer, the best teacher.

  ప్రకృతి నయము చేసే శక్తి, బోధన చేసే గురువు.
* Nude but not lewd.

  దిగంబరి కాని కామాతురములేదు.
* From rags to riches.

  లేమి నుండి కలిమికి వచ్చుట. చెడి బతక వచ్చును గాని బతికి చెడటం సహించలేడు మనిషి.
* కలిమిలేమిలు కావడికుండలు.
* ఇల్లలకంగానే పండుగకాదు.
* వానాలు కురవాలి, వరిచేలు పండాలి

  మానాన్న తేవాలి, మా అమ్మ వండాలి

  మా పొట్ట నిండాలి.

science శాస్త్రం

* Art is I, Science is we. —Claude Bernard

  కళ నాది; శాస్త్రం మనది.

* Science and Art belong to the whole world, and before them vanish the barriers of nationality.

—Goethe

శాస్త్రం, కళ ప్రపంచానికంతటికి వర్తిస్తుంది, వీటికి జాతి విచక్షణ లేదు.

* Science is organised knowledge.

శాస్త్రం క్రమరీతి జ్ఞానం. —Spencer, *Education*

scooter స్కూటర్

* Its darker side : Let it not be death ride for the poor pillion rider.

వెనుక కూర్చున్నవానికి మృత్యుబాట కాగూడదు సుమా.

sea సముద్రం

* All the rivers run into the sea, yet the sea is not full. —Eeclesiastes.1.7

నదులన్నీ సముద్రంలోకి ప్రవేశించినా సముద్రం నిండదు.

security రక్షణ చర్య

* Security beefed up in the troubled spot.

ఆల్లర్లు ఉన్న ప్రాంతంలో రక్షణ చర్యలు కట్టుదిట్టం చేశారు.

selfishness స్వార్థం

* సొంతలాభం కొంతమానుకు
పొరుగు వాడికి తోడుపడవోయ్ —గురజాడ

* A selfish person is like a shell fish.

స్వార్థపరుడు గుల్లలో నుండు జలజంతువులాంటివాడు.

service సేవ

* Service to humanity is service to God.

మానవసేవ మాధవ సేవ ; నరుని సేవ నారాయణసేవ ; ఆర్తులసేవ అనిరుద్ధిని సేవ ; జనులసేవ జనార్దన సేవ ; ప్రజలసేవ పురుషోత్తముని సేవ ; మందిసేవ మధుసూదనుని సేవ.

* Love must express itself as Service. —Sai Bab

ప్రేమయే సేవకు ప్రతి రూపం. సేవయే ప్రేమకు ప్రతిరూపం.

* *My heart is ever at your Service.*

—Shakespeare, *Timon of Athens* Act I. Sc.

నాహృదయం నీ సేవకు ఎల్లప్పుడు ఆంకితం.

* Service is spiritual discipline. —Sai Bab

సేవ ఆధ్యాత్మిక (క్రమ) శిక్షణ.

shadow నీడ

* Coming events cast their shadows before.

ఉరుములు, మెరుపులు వానకోసమే. —Campbell

* Death is the shadow of birth.

గిట్టుట పుట్టుటను ఆశ్రయించే ఉంటుంది. పుట్టుట గిట్టుట కొరకే మృత్యువు మానవుని వెంటాడుతూనే ఉంటుంది.

* Fear follows like a shadow.

భీతి నీడలా వెంటాడుతుంది.

shy సిగ్గు, లజ్జ

* వయసు వచ్చిన పిల్లకు సిగ్గు ఆభరణం

Shyness is an ornament to the young girl.

sight దృష్టి

* Seeing is believing. దృష్టి లో నున్నది దృష్టాంతము.
* Out of sight out of mind.

దృష్టి నుండి తప్పితే మనస్సు నుండి తప్పినట్లే.

silence మౌనం, నిశ్శబ్దం

* మౌనం అర్ధాంగీకారం Silence is half-acceptance.
* Be silent and safe-silence never betrays you.

—John Boyle O'Reilly, *Rules of the Road*

మౌనం సురక్షితం – నిన్ను మౌనం వంచన చేయదు.

* Silence is golden. మౌనం విలువైనది.
* Silence is not only the absence of sound but also stillness of the mind.

నిశ్శబ్దం శబ్దం లేక పోవటమే కాదు, మనస్సు నిశ్చలత కూడా .

* In the examination hall please be silent ; observe silence. పరీక్ష హాల్లో దయచేసి నిశ్శబ్దం పాటించండి.

simple సరళం

* Indeed, to be simple is to be great.

—Emerson, *Literary Ethics*

సరళం ప్రసిద్ధికెక్కిన వారి లక్షణం

* Be simple and sincere. —Sai Baba

సరళత కలిగి నిష్కపటంగా సంచరించు.

skeptic sceptic సందేహశీలుడు

* Great intellects are skeptical. —Nietzsche

మహా మేధావులు సందేహ శీలులు.

skill నైపుణ్యం

* Don't kill skill. నైపుణ్యాన్ని అణచివేయవద్దు.

sky ఆకాశం

* Sky is the limit. ఆకాశం హద్దు.

sleep నిద్ర

* What sweet is to the taste, so sleep is to the brain.

రుచికి తీపి ఎట్లామధురమో మేధకు నిద్ర అట్లాంటిది.

* Fatigue is the best pillow. —Franklin

అలసట చక్కటి దిండు.

నిద్ర సుఖమెరుగదు, ఆకలి రుచి ఎరుగదు.

❋ *O sleep, O gentle sleep,*
Nature's soft nurse.

—Shakespeare, *HenryIV.* Pt II.Act III Sc. I

ఓ నిద్రా (దేవత), ఓ సుఖనిద్రా, ప్రకృతి చల్లని చూపు.

smile చిఱు నవ్వు, మందహాసము, మందస్మితము

❋ Mention a word which is mile long between two s's: smiles.

❋ Smile, do not laugh.

చిరునవ్వు నవ్వు, పెద్దగా నవ్వ వద్దు.

❋ స్మితముఖి, స్మితా పాటిల్ - ఈమె తనముఖములో స్మితము చిలకరిస్తుంది / చిందిస్తుంది.

❋ Better smile than frown.

చిరునవ్వు నవ్వు, ముఖము చిట్లించ వద్దు.

❋ Smile is the spice of life, humour the pep of it.

చిరునవ్వు, ఛలోక్తి మనుగడను మరులు కొలుపుతాయి.

❋ అరవిందాసన సుందరీ మందహాసం.

smoke పొగ

❋ There can be no smoke without fire.

చిచ్చు లేనిదే పొగ లేదు.

smoking పొగ పీల్చడం

❋ A cigarette is the perfect type of perfect pleasure.

—Oscar Wilde

సిగరెట్ సంపూర్ణ ఉల్లాసానికి పసందైన మార్గం.

❋ Quit smoking. బీడి, సిగరెట్ పొగ మన పగ—త్యజించు.

❋ Smoking is injurious to health.

బీడి, సిగరెట్, చుట్ట పొగ ఆరోగ్యానికి హానికరం.

❋ పొగతాగని వాడు దున్నపోతైపుట్టున్ —కన్యాశుల్కము

❋ పొగతాగినవాడు దుమ్మైపోవున్.

* పాగతాగుట పులినోట్లో తలకాయపెట్టినట్లే.
* పాగపీలిస్తే ప్రాణానికి స్వస్తి.
* పాగ పీలిస్తే రణము(cancer) పుడుతుంది. కాన్సరు చావుకు దారి తీస్తుంది. చావు కోరుకుంటే పాగ పీల్చు.

society సంఘం, సమాజం

* Man has to recognize the indebtedness to society and his duty towards it. —Sai Baba

  మనిషి సంఘజీవి. సంఘానికి తను ఋణపడి ఉన్నానని గ్రహించి సంఘసేవ చేయాలి.

* Society is built upon trust. —South

  సంఘం యొక్క ఘనత నమ్మకం మీద ఆధారపడి ఉంటుంది.

* We cannot change society; only the individual can change.

  —Jiddu Krishna Murthy

  సంఘాన్ని మార్చలేం; సంఘ సభ్యుడు మారవచ్చు.

soil భూమి, గడ్డ

* Sons of the soil. ధర్తీపుత్రులు.

  తన ధరణి ధర/ వెల అమూల్యం.

* మట్టిమీద మమకారం ప్రపంచ వ్యాప్తం— ధనం, బలం, మతం, ఆస్తి, అంతస్తు అనేవి మనుష్యులను వేరుచేస్తాయి గాని తను పుట్టిన గడ్డ మాతృభావం వలె అందరిని సమానంగా చూస్తుంది. గడ్డమీద అభిమానం ఉగ్గు పాలతో పుడ్తుంది.

soul ఆత్మ

* A person who is not soul-strong cannot achieve anything.

  ఆత్మ బలం లేనివాడు దేనిలోనైన రాణించలేడు/నెగ్గలేడు.

* శ్లో: న జాయతే మ్రియతే వా కదాచిత్

  నాయం భూత్వా ఽ (అ) భవితా వా న భూయః,

అజో నిత్యశ్ శాశ్వతోఽ యం పురాణఃన హన్యతే హన్యమానే శరీరే. —గీ త. 2 వ.ఆ. శ్లో.20

ఈ ఆత్మకు ఒకప్పుడు లేక తరువాత ఉండటం(అంటే పుట్టటం), ఒకప్పుడుండి తరువాత లేకపోవటం (అంటే నశించటం) అనే అవస్థలు లేవు.ఈ ఆత్మకు జననమరణములు, వృద్ధి క్షయములును లేవు. శరీరము నష్టమైనను ఈ ఆత్మ వినష్టము కాదు అనగాఆత్మ అవినాశి.

sow విత్తనములు చల్లు

* As you sow, so you reap.ఇప్పుడు కష్టపడి విత్తనాలు ఎట్లా చల్లుతావో, రేపు కోతలు కోసి సుఖపడుతావు.(అనగా ఫలం పొందుతావు). కష్టే ఫలీ

speech ప్రసంగం

* What the orators want in depth, they give you in length. —Montesquieu

ప్రసంగ సారాంశం నొక్కి చెప్పాలని ప్రయత్నించి ప్రసంగాన్ని పొడిగిస్తారు.

* Speech is the index of the mind. —Seneca

మాట భావ సూచకం.

* Hear much; speak little. —Bias

ఎక్కువ విను, తక్కువ మాట్లాడు.

* Scolding others spoils your tongue.

ఇంకొకరిని దూషిస్తే మననోరే కలుషితమవుతుంది.

speed వేగం

* Speed thrills but kills.

పరుగు ఝళిపిస్తుంది; ప్రాణం తీస్తుంది కూడాను.

* వేగం కాదు ముఖ్యం భద్రత మన లక్ష్యం.

stampede మంది కిక్కిరిసి తోసుకొనుట. ఒక్కుమ్మడి మృతి.

Occurs in temples, fairs, melas, sports stadia, pushkarams, etc.

గుళ్ళల్లో, సంతల్లో, వినోదరంగస్థలాల్లో, క్రీడారంగ స్థలాల్లో, పుష్కరాల్లో తరచుగా జరుగుతుంటుంది.

* Governor/Chief Minister expressed grief/sorrow/ shock; offered condolences to the families of the victims of the mishap—announced ex-gratia pay ment / assistance of Rs. 50,000/- each to the families of persons who were killed in the stampede. A high level judicial enquiry ordered. Meanwhile miscreants loot victims.

గవర్నర్/ ముఖ్యమంత్రి సంతాపం/ దిగ్భ్రాంతి వెలిబుచ్చారు. చనిపోయిన వారి కుటుంబాలకు సంతాప సూచక పరామర్శలు అందజేశారు. ప్రతి కుటుంబానికి 50,000 రూపాయిల నగదు ఎక్స్‌గ్రాషియాగా ప్రకటించారు. ఈ తోసుకోవటం ఎట్లా సంభవించింది అని తెలుసుకొనటానికి ఉన్నత స్థాయి న్యాయ విచారణ జరుపవలసిందిగా ఉత్తరువులు జారీ చేశారు. ఇంతలో దుండగులు అక్కడి దురదృష్టవంతులు పరాకుగా ఉన్న సమయం చూసి దోపిడీలు మొదలు పెట్టారు. పాపం, చూడండి ఇదీ లోకరీతి!

* Lok Sabha, Rajya Sabha accuse the authorities for mismanagement.

యాజమాన్యానికి పరిస్థితిని అదుపులో పెట్టడం చేతకాలేదని లోక్‌సభ, రాజ్యసభ నిందించాయి.

storm తుపాను

* There can be no rainbow without a cloud and a storm. —J.H. Vincent

మబ్బు, తుపాను లేకుండా ఇంద్రధనుస్సు ఉండదు.

* Storm in a tea cup –'*Much Ado about Nothing* '.
—Shakespeare's play

* He used to raise a storm in a teapot. —Cicero

లిటరల్ translation టీ కప్పులో తుపాను.

A great deal of fuss generated by a trivial thing.

గోరంతలను కొండంతలు చేయు; గోటితో తీసే దాన్ని గొడ్డలి తో నరికి నట్లు.

stupid శుంఠ

* There is no sin except stupidity. —Oscar Wilde

మూర్ఖత్వం కన్నా పాపం ఇంకొకటి/మరొకటి లేదు.

* పండిత పుత్రః శుంఠః

success జయము, సాఫల్యం

* Nothing succeeds like success. —Oscar Wilde

గెలుపునుమించిన జయంలేదు. జయాన్నిమించిన గెలుపులేదు.

సాఫల్యం జయాన్ని సిద్ధించడమే.

* Hearty congratulations on your success in the examination.

పరీక్షలో కృతార్థులైనందుకు హృదయపూర్వక అభినందనలు.

suffering బాధ

* Although the world is full of suffering, it is full also of the overcoming of it. —Helen Keller

ప్రపంచంలో బాధ ప్రబలి ఉన్నా బాధ నివారణోపాయములు గూడా ప్రబలి ఉన్నాయి.

suicide ఆత్మహత్య

* It is cowardice to commit suicide.

ఆత్మహత్య పిరికితనం. —Napolean, 1817

t T

table manners

* They say fingers were made before forks, and

hands before knives. —Swift, *Polite Conversation*

చేతులు,వేళ్ళు కత్తుల కంటే ముందే సృష్టింపబడినవి.

aste రుచి

* Mango contains both tastes, sour and sweet.

  మావిచిగురు మూలం— కాయపులుపు, పండుతీపి.

* Delicious: a great sumptuous meal, exquisite cuisine—pleasing to the palate; stay tuned for the next dish. After finishing, express grateful thanks.

  పదార్థాలు కమ్మగా ఉన్నాయి; మధురం, షడ్రసోపేతం, రుచికరం; ఆసక్తి వాత్సల్యం జత చేసి వంటకాలు తయారుచేశారు.ఒకటి కన్నా ఇంకొకటి నోరు ఊరిస్తున్నది. వరుసగా వడ్డన అందుకోండి. తిన్నతర్వాత 'ఆన్నదాత సుఖీభవ' అనాలి.

* Taste for fire arts లలిత కలలంటే అభిరుచి.

eacher అధ్యాపకుడు, బోధకుడు

* The teachers of tomorrow are the students of today. నేటి విద్యార్థులే రేపటి అధ్యాపకులు. —Sai Baba

* Men learn while they teach. —Seneca

  అభ్యసించుటకు అవకాశాన్నిచ్చేది బోధన.

Telugu తెలుగు

* దేశభాష లందు తెలుగు లెస్స.
* మధురమైనది మన మాతృభాష.
* తెలుగు భాష తేనె కన్నా తీపికలది/తీయనైనది.
* Telugu, Italian of the East.

  తెలుగును 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్' అని పొగడియున్నారు.

* కనులవిందైన సీమ మన కోనసీమ.
* ఎంత చక్కని దోయి ఈ తెలుగు తోట

  ఎంత పరిమళమోయి ఈ తోటపూలు —కందూకూరి వీరభద్రరావు

* కల్లోల గౌతమీ వెల్లువల కృష్ణమ్మ తుంగభద్రాతల్లి
  పొంగి పొరలినచాలు ధాన్యరాసులు పండు.....

—వేములపల్లి శ్రీ కృష్ణ

* శ్రీశైల దాక్షారామ కాళేశ్వరములనెడి త్రిలింగక్షేత్రముల మధ్య దేశము
  ఆంధ్రము. తెలుగువారు త్రిలింగ దేశస్థులు.

tension ఆందోళన

* Tension maketh a man vulnerable to disease.
  ఆందోళన ఆరోగ్యానికి చేటు.

thorn ముల్లు

* Wherever there are roses, there are thorns too.
  గులాబీ పుష్పములు ముళ్ళతో కూడి ఉన్నవి.

thought ఆలోచన

* Tame your thoughts. ఆలోచనలు అదుపులో పెట్టుకో.

tiger పులి

* A tiger in a cow's hide. గోముఖవ్యాఘ్రం.
* చలి పులి. biting cold.

time కాలం

* The present is a product of the past, but it is also the seed for the future. —Sai Baba
  వర్తమానకాలం భూతకాలం యొక్కపంట; అంతేగాదు, ఇది భవిష్యత్తుకు బీజం కూడా.
* Lost time is never found again. —Aughey
  గడచిన కాలం తిరిగిరాదు. Lost time is never regained.
* Time and tide wait for nobody.
  కాలచక్రాన్ని, సముద్రపుపోటుని ఎవరూ ఆపలేరు.
* Lose an hour in the morning, and you'll be all day hunting for it. —Whately

ఉదయం ఆలస్యం చేసిన గంట రోజంతా నిన్ను వేటాడుతూనే ఉంటుంది.

* Time is money. —Bulwer-Lytton, *Money*

కాలం అన్నిట్లో కన్నా విలువైనది.

* You are the master of your time.

నీ కాలానికి సమయానికి నీవే అధినేతవు.

* One should feel guilty if one wastes time.

కాలయాపన చేస్తే తన్ను తాను నేరస్థునిగా భావించుకోవాలి.

* Waste of time is waste of talent.

కాలం వృధా అయితే తెలివితేటలు వృధా అయినట్లే

* Your time is precious; it is national asset.

మీ కాలం విలువైనది; అది మీ జాతి సంపద.

* We must use time as a tool, not as a couch.

కార్య నిర్వహణ చేయండి, కాలయాపన వద్దు. —John Kennedy

* The hour passed, the nearer the grave —Time lost is never regained.

కాల చక్రం తిరుగుతుంటే కాటికి చేరువ — గడచిన కాలం తిరిగిరాదు.

* Procrastination is the thief of time.

పనిదొంగ కాలవిలంబ(న)ము చేస్తుంటాడు. —John Adair

tongue నాలుక

* Let not your tongue cut your throat.

నీ నాలుకతో నీ గొంతు కోసుకోకు!

* Tongue is the most powerful instrument on earth.

రసజ్ఞ ధర్తి మీద ధాటియైన ధురీణి.

* A slip of the foot we may recover, but a slip of the tongue leaves a deep imprint.

కాలు జారితే వెనక్కు తీసుకోగలం: కాని మాట జారితే వెనక్కు తీసు

కోలేం, కలకాలం నిలచియుంటుంది. —Brahma Kumaris

* శ్లో: జిహ్వాగ్రే వసతే లక్ష్మీః జిహ్వాగ్రే మిత్ర బాంధవాః
జిహ్వాగ్రే బంధనప్రాప్తిః జిహ్వాగ్రే మరణం ధ్రువమ్.
Human being acquires wealth and prosperity through his speech, i.e. tongue; achieves friendship and relationship through his talk, i.e, tongue; gets entangled into the affairs in this mundane world through his deliberations, i.e, tongue. In the end, he lands in the lap of death also through his last words, viz, tongue. Thus tongue is a powerful instrument right from birth to death.
* Tame your thoughts and tongue.
నీ ఆలోచనలను, నాలుకను అదుపులో పెట్టు.

trifle అల్పం, స్వల్పం

* After all, a quarrel between mist and fog.
మంచుకి పొగమంచుకి ఉన్న భేదమంత స్వల్పం.(అనగా లెక్కలోకి తీసుకునే అంత మనస్పర్ధకాదు).

trio త్రయం

* సత్యం, శివం, సుందరం. Truth, Bliss, Beauty.

trouble కష్టం

* Never trouble trouble till trouble troubles you,
— American proverb
* *To take arms against a sea of troubles.*
కష్టపరంపరను జయించు — Shakespeare, *Hamlet*, Act III. Se I
* Troubles, like babies, grow larger by nursing.
—Lady Holland
కష్టాలు (పిల్లల వలె) లాలన చేస్తే పెరుగుతాయి.
* కష్టాల్లో మొక్కుకున్న మొక్కుబడులను సుఖాల్లో మరిచిపోతారు.

Vows made in storms are forgotten in calms.

trus నమ్మకం

* Trust but verify. —Russian proverb

  నమ్ము కాని బుజువుచేసుకో.

truth సత్యం

* సత్యమేవ జయతే. Truth alone triumphs.
* In judging myself I shall try to be as harsh as truth, as I want others also to be.

  సత్యం మనిషికి కఠోర పరీక్ష; అది అతని శీలానికి నిదర్శన.

  —Mahatma Gandhi

* Truth has no fear. Untruth shivers at every shadow. —Sai Baba

  సత్యానికి భయం అంటూలేదు. అసత్యం ప్రతినీడనూ చూసి కంపిస్తుంది.

* In quarreling, the truth is always lost. —Syrus

  పోట్లాటలో సత్యం మరుగుబడి పోతుంది.

* Time is precious, but truth is more precious than time. —Disraeli

  కాలం విలువైనది, కాని కాలంకంటే సత్యం ఇంకా విలువైనది.

* Truth is immortal; error is mortal.

  —Mary Baker Eddy, *Science and Health*

  సత్యం శాశ్వతం; తప్పు అశాశ్వతం.

* సత్యంవద ధర్మంచర. Speak truth, do your duty.
* నిజం నిప్పులాంటిది. Truth is flawless.
* Time has a way of revealing truth.

  కాలానికి నిజాన్ని నిరూపించే శక్తి ఉంటుంది.

  —Brahma Kumaris

* Truth is God. —Mahatma Gandhi

సత్య స్వరూప స్సర్వేశ్వరః —జాతిపిత గాంధి తాత

u

ugly కూరూపి, అందహీనం

* Nobody's sweet heart is ugly. —J.J Vade

  ఎవరి ప్రేమిక వారికి కురూపికాదు. తా(ను) వలచినది రంభ.

understanding అవగాహన

* అవగాహనతో అనర్థాలను, అపోహలను, అనుమానాలను జయించ వచ్చు.

unity ఏకత్వం

* United we stand; divided we fall.

  కలసిఉంటే కలదు సుఖం.

* Unity is strngth. ఏకత్వం బలం.

* కలసి శ్రమిద్దాం ప్రగతి సాధిద్దాం.

  Let us toil together, achieve progress.

* Unity in diversity. భిన్నత్వంలో ఏకత్వం.

university విశ్వవిద్యాలయం

* A University is a seat of Learning.

  సకల విద్యలకు నిలయం విశ్వవిద్యాలయం.

untouchability అంటరానితనం

* అంటరానితనం పెద్దమచ్చరా, అది జాతి జనుల కాల్చు కారు చిచ్చురా.

—కె. పద్మజా చౌదరి

unwillingness అయిష్టం

* You can take the pony to the pond but cannot make it drink (water).

  గుర్రాన్ని నీళ్ళ కుండి దగ్గరకు తీసుక వెళ్ళొచ్చుగాని, నీరు తాగించలేం.

* Nothing is easy to the unwilling. —Thomas Fuller

  ఇష్టం లేక పోతే అంతా కష్టమే.

upanayanam ఉపనయనము

❋ శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

శ్లో: కృష్ణాజినం దర్భమయీ చ మౌంజీ పాలాశదండః పరిధానశాటీ
యజ్ఞోపవీతం చ దిశంతు నిత్యం వటోశ్చిరాయుశ్శుభకీర్తి విద్యాః

స్వస్తి శ్రీ ..... సంవత్సర.. తిథి....వారం....నక్షత్రం... సమయం

చి॥ ... కి ఉపనయన మహోత్సవము మా గృహమందు జరిపించుటకు దైవజ్ఞుల చేత నిర్ణయించడమైనది గావున మీరు సకుటుంబముగా విచ్చేసి వటువును ఆశీర్వదించి మదర్పిత చందన తాంబూలాదుల స్వీకరించి మమ్మానందింపచేయ కోరుచున్నాము.

మంగళమ్ మహత్

శ్రీ శ్రీ శ్రీ

ఇట్లు
శ్రీ....
శ్రీమతి...

❋ 'Sacred thread' ceremony. ద్విజుడు వర్ధిల్లుగాక !

v V

valour valor శౌర్యం, పరాక్రమం

❋ Discretion, the better part of valour.

—Beaumont and Fletcher

వివేచము/విచక్షణ శౌర్యంలోని శ్రేష్ఠభాగం.

vanity గర్వం, బోగు బడితనం

❋ ధనవ్యయం మనోసుఖం.Spend money, seek comfort.

❋ Vanity bag: తేజరిల్లు వనిత ముస్తాబు పేటిక

variety నానావిధత్వం

❋ Variety is the spice of life. నానావిధత్వము మనుగడకు మెరుపునిస్తుంది. లోకోభిన్నరుచిః

venom గరళం

* Scorpion has venom in its sting, the serpent has venom in its fawns but the wicked has venom all over his body.

  తేలుకు కొండిలో ఉంటుంది విషం; పాముకు కోరల్లో ఉంటుంది గరళం, కాని ఖలుడైన మనిషికి ఒళ్ళంతా ఉంటుంది విషం/కపటం.

via media మధ్యస్థ

* పాము చావకుండా బడితె విరగకుండా. * గోడ మీద పిల్లి వాటం.

vice దుష్టగుణం

* Idleness and ignorance are the parents of many vices. —C.P. Brown

  సోమరితనం,అజ్ఞానం పలుదౌష్ట్యములకు అగ్రగాములు.

victory జయం

* Take failure and victory coolly. —Sai Baba

  జయాపజయములను ఉదాసీనతతో గ్రహించు.

VIP

Very important person. అతి ప్రముఖ వ్యక్తి. అతి ముఖ్యమైన వ్యక్తి.

* Some VIPs assume airs of a heaven-born class.

  వీరిలో కొందరు స్వర్గాన్నించి భూమికి దిగి వచ్చిన వారి వలె ప్రవర్తిస్తారు.

* Son-in-law gets VIP treatment.

  అల్లుడికి అతి ప్రముఖవ్యక్తి హోదా లభిస్తుంది.

virtue సన్మార్గం, సద్గుణం, సుశీలత

* The root is education and the fruit is virtue.

  విద్యమూలం, వినయం ఫలం —Sai Baba

  విద్య వేరు లాంటిది అనగా మూలం: సద్గుణం దాని ఫలం.

VVIP

Very very important person.ముఖ్యాతిముఖ్యమైన వ్యక్తి.

* In a marriage the bride and bridegroom are VVIPs and the guests are VIPs.

వివాహంలో వధూవరులు VVIP లు, అతిథులు VIP లు.

W

wake మేల్కొల్పు

* It is not good to wake a sleeping lion.

—Philip Sidney, *Arcadia*

హాని కలుగజేయు పనులు చేయవద్దు

want కోరిక

* Be satisfied with what you have, not what you want.

ఉన్నదానితో తృప్తిపడు, కోరికలకు మితంలేదు.

war యుద్ధం

* *O war! thou son of Hell!*

—Shakespeare, *Henry VI*, Pt II Act V. Sc.2

ఓ యుద్ధమా ! నరక కూపమా!

* *The brazen throat of war.*

యుద్ధ భేరీలు మోగుతున్నాయి. —Milton, *Paradise Lost*

* War is the science of destruction.

యుద్ధం వినాశశాస్త్రం. —John S.C. Abbott

* Arrangements on war- footing to help flood-affected people.

వరద బాధితుల సహాయార్థమై యుద్ధప్రాతిపదిక మీద సన్నాహాలు జరుగుతున్నాయి.

* A war of attrition of tissues in disease.
  జబ్బులో కణజాలము ఆహుతి.
* The ballot is stronger than the bullet. —Lincoln,1856
  ఓటు కత్తి కన్నా శక్తివంతమైనది.

waste వృథా

* Don't waste money, time, food and energy.
  —Sai Baba
  ధనం, కాలం, ఆహారం, శక్తి వృథా చేయకండి.
* Do not waste a single moment, in idling or loose living. —Sai Baba
  సోమరితనంలోగాని వ్యర్థ జీవనంలో గాని కాలం క్షణమైనా వృథా చేయవద్దు.

watch గమనించు

* W Words
  A Action
  T your Thought
  C Character
  H Heart —Sai Baba
  మీ వాక్కులు, చేతలు, ఆలోచనలు, శీలము, హృదయము ఎల్లప్పుడు గమనిస్తుండండి.

water నీరు, జలం

* నీరే ప్రాణాధారం. Water is the prop for life.
* నీటి కోసం ప్రయత్నాలు . —యన్.టి.రామారావు
  Struggle for water.
* For a nation: Fame with water, famine without water. జలము ఉంటే క్షేమం, లేకుంటే క్షామం.
* వ్యాజస్తుతి

క. సిరిగలవానికఁ జెల్లును
దరుణులఁ బదియారువేలఁదగఁ బెండ్లాడన్
దిరిపెమున కిద్ద ఱాండ్రా?
పరమేశా! గంగవిడుము, పార్వతి చాలున్.

ways of the world లోకరీతి

* చావు మేళం విషాదంలో సాగుతూ ఉంటే పెళ్ళిమేలం 'బరాత్' లో ఎదురువస్తుంది.
Marriage procession faces the tearful death procession.
* పెద్దల (రాణి) చావు పెండ్లితో సమానం అనగా రెండు ఘటన(ము)లు ఎంతో ఠీవిగా చేస్తారు.
The funeral of Princess Diana in 1997 shaped up as more intense (media) event than her wedding to Prince Charles in 1981.
* నింద లేనిదే బొంది పోదు.
* నిజం నిలకడ మీదగాని తెలియదు.
* "Prince Charles weeps bitter tears of guilt": *Daily Mail* –though Princess Diana accompanied by her boy friend , Dodi died in a car driven by a drunk chauffeur in a foreign city, Paris, utterly unrelated to any such plot by Prince Charles (to kill Diana).
* Bitter truth has to be gradually desensitized and acclimatized. తినగ తినగ వేము తియ్యనుండు.
* Cheap imitation is life's shallowness.
పులిని చూసి నక్కవాత పెట్టుకున్నట్లు అర్థంలేని అనుకరణ జీవిత విలువను తగ్గిస్తుంది.
* Luck clicks those who work conscientiously.

మనస్సాక్షిగా పనిచేసే వారికి అదృష్టం యొక్క అవతరణ కద్దు.

* Xerox does nothing in original, yet it is in demand. జిరాక్స్ చేసేది నకిలీ, అయినా బహుళావశ్యకం.
* Strategy for success: జయమునకు సోపానములు

1. To know more and to be known more . జ్ఞానం వృద్ధి చెందాలి; మనిషికి గుర్తింపు ఉండాలి. ఎక్కువ తెలుసుకోవాలి, ఎక్కువగా తెలుసుకొనబడాలి.

2. To respect more and to be respected more.
మర్యాద ఇచ్చి మర్యాద పొందటం.

* Religion is a way of life. మతం జీవన పంథ.
* Faith, hope, love –the three angles in the triangle of life.
నమ్మకం, ఆశ, ప్రేమ—జీవిత త్రికోణంలోని మూడు కోణములు.
* అవును, కాదు అనడం కష్టం. 'చూద్దాం' అనడం సులభం.

—చుక్కపల్లి పిచ్చయ్య

'Yes' or 'No' may be difficult for a problem.
' Let us see' attitude is ideal.

* తృప్తి చొరవను కుంటుపరచకూడదు. —చుక్కపల్లి పిచ్చయ్య
Contentment should not eclipse ambition.
* Do what you say—say what you do.
చెప్పేది చేయి—చేసేది చెప్పు.
* సరసుడు, సహృదయుడు Simple and good-hearted.
* We often have to put up with most from those on whom we most depend. —Baltasar Gracian
మనం ఎవరి మీదైతే బాగా ఆధారపడ్డామో వారితో సర్దుకు పోవటం చాలా అవసరం.

* He who learns nothing from the past will be punished by the future. —Zarathushtra

  గతం నుంచి నేర్చుకొననివాడు భవిష్యత్తులో బాగుపడడు.

* Strive for intellectual refinement and spiritual enlightenment.

  బుద్ధి కుశలత, ఆధ్యాత్మిక వెలుగు కొరకు పాటుపడు.

* ఏకస్తపో: meditate in solo ద్విరధ్యాయీ: study in duet త్రిభిర్గీతం: sing in trio చతుఃపథమ్: travel in company.

* Mass prayers.సామూహిక ఆధ్యాత్మిక/ పారమార్థిక సాధన.

* Justice without force is impotent; force without justice is tyranny. —Pascal

  సేనాబలంతోలేని న్యాయం నిర్వీర్యం; న్యాయంలేని సేనా బలం క్రూరం/ క్రూరప్రభుత్వం.

* ఏ నిముషానికి , ఎవరికి ఏమి జరుగనున్నదో ఎవరు ఊహించగలరు? Who can forecast what happens to whom at what moment in life ?

* ధర్మాన్ని కాపాడండి—ఆ ధర్మం మిమ్ములను కాపాడుతుంది.

* The secret of a successful budget in a parliament: Take from the rich and give to the poor.

  పార్లమెంట్‌లో బడ్జెట్ కిటుకు; ధనవంతుని దగ్గర సేకరించి పేద/ బీద ప్రజకు తోడ్పడుట.

* Let sleeping dogs lie.

  నివురు గప్పిన నిప్పుతో చెలగాటం వద్దు.

* Some remedies are more dangerous than the disease itself.

  ఆటంకం కన్నా దాన్ని అరికట్టే సాధనలు మరింత ప్రమాదం కావచ్చు.

* A twin- pregnancy is like a double-decker bus.

  కవలపిల్లల గర్భిణీ స్త్రీ మేడ బస్సు వలె నడుస్తుంది.

* All that glitters is not gold; all that wheezes is not asthma.

ways of the world (contd.) లోకంరీతి, లోకం పోకడ.

* Whatsoever is to our advantage will appear right to us. మనకు ఎది వీలో అది సరియైనదని తోస్తుంది.
* We do not usually look into a matter from the standpoint/ point of view of the other fellow.
  విషయాన్ని ఇంకొకరి దృష్టి రీత్యా మనం తరచు చూడం.
* The only thing certain about litigation is its uncertainty. (కోర్టు) వ్యాజ్యంలో సంధిగ్ధం తప్పదు.
* Discussion is an exchange of intelligence. Argument is an exchange of ignorance. —Bill Gold
  చర్చ అంటే తెలివి తేటలను ఇచ్చిపుచ్చుకోవడం. వాదం అజ్ఞానం సూచిస్తుంది.
* It is upto every one to work out his own salvation or damnation. —Zarathushtra
  'ఉద్ధరేత్ ఆత్మనాऽऽత్మానమ్' అన్నట్లు తన్నుతానే ఉద్ధరించుకొన వలయును, లేదా తన్నుతానే అధోగతిలోనికి తోసుకున్నట్లవుతుంది.
* Your past foretells your future.
  నీ గతం నీ భవిష్యత్తు గురించి చెప్తుంది.
* No doubt new brooms sweep well but an old one is good for the corners.
  కొత్త చీపుళ్ళు బాగా ఊడుస్తాయి కాని పాత చీపురుతో మూలలు బాగా తుడవ వచ్చు .
* హరికథ అయి పోంగానే ' కథకంచికి మనం ఇంటికి'.
  Thought of home after a religious discourse.
* Kind words can be short and easy to speak, but their echoes are truly endless.

—Mother Teresa

హార్దిక పదాలు హ్రస్వపూరితం మరియు తేలికగా ఉన్న ప్పటికీ వాటి ప్రతిధ్వనులు అంతటా వ్యాపించి ఉంటాయి. —మదర్ తెరీసా

* Dictatorship: one with ' do -or- die' legislation.
  నిరంకుశప్రభుత్వం అంటే 'చేయి,లేక పోతే చావు' అనే శాశనం ఇచ్చేది.
* The successful revolutionary is a statesman, the unsuccessful one a terrorist.
  విప్లవవీరులలో గెలిచినవాడు రాజకీయవేత్త, ఓడిపోయినవాడు టెర్రరిస్టు (ఉగ్రవాది, భీతిగొలుపువాడు).
* చేస్తూన్నా పోట్లాడేది కుమారుడు, పోట్లాడుతున్నా చేసేది తల్లి.
  —జల్లెళ్ళమూడి ఆమ్మ
* లోకకళ్యాణం కొరకు: సర్వలోక/భూత హితే రతః. సర్వేజనా స్సుఖినోభవన్తు.
  లోకా స్సమస్తా స్సుఖినోభవన్తు: సర్వేమిత్రబాంధవా స్సుఖినోభవన్తు. శుభం భూయాత్.
* 'శ్రమ ఏవ జయతే' 'Toil alone triumphs'.
* Work is worship.
  'పనియే పూజ'. శరీరయాత్రా అపి చ తే న ప్రసిద్ధ్యేత్ అకర్మణః.
* Approach to heart is through stomach.
  కడుపే కైలాసం. రాగానే కాఫీ ఇస్తె హృదయాన్ని చూరగొన్నట్లు.
* Be good to all, do good to all. Think good to all.
  మంచిగా ఉండు, అందరికి మంచిచేయి. సర్వులకు మంచిని కోరుకో.
* కూసేగాడిద వచ్చి మేసే గాడిదను చెరచింది.
  Idleman's brain is a devil's workshop.
  Idleman disturbing a busy person.
* Man proposes, God disposes.
  మనిషి ఆలోచన ప్రదాత, దైవం విధాత.
* చుట్టూ వున్న చీకటిని తిట్టుకుంటూ కూర్చోడం కన్నా చేతనైన సాయం

చేసి చిరు 'దీపం' వెలిగించడం మిన్న. —టాగోర్

* Where there is a will, there is a way.
  పట్టుదల ఉంటె పని జరుగుతుంది.
* కష్టాలు, కన్నీళ్ళు కలకాలం ఉండవు.
  Obstacles and sorrows are not permanent.
* Man is a mistake- maker— to err is human.
  తప్పుచేయటం మనిషి జీవితంలో జరుగనిది కాదు.
* The law should take its own course.
  చట్టం తన పంథాలో పోవలసినదే.
* Some think that the way of impressing one's importance is by belittling/ harassing others.
  తన ప్రాముఖ్యత తెలియజేయడానికి ఇంకొకరిని చిన్న చూపు చూడగూడదు.
* Boozers and guzzlers are pampered by bootleggers. తాగు బోతులకు తథాస్తు అనేవాళ్ళున్నారు.
* The more inaccessible a VIP is, the greater is his greatness. దొరకని/అందని దొర గొప్పతనం మిన్న.
* Unity in diversity–a popular saying o.k.; but let there not be diversity in unity!
  భిన్నత్వంగా ఉన్నా ఏకత్వం –సరే, మంచిది; కాని ఏకత్వంలో భిన్నత్వం రాకూడదు!
* లోకో భిన్నరుచిః. Tastes/choices differ from person to person in this world.
* it is not uncommon to blame more
  the lorry driver than the bus-driver,
  the bus-driver than the car-driver,
  the car driver than the motor-cyclist,
  the motor-cyclist than the cycle rider

in the wake of an accident, even if the latter is at fault. The way of the world is to blame the higher vehicle.

wealth ధనం

* Health is Wealth–agreed; in these days of by- pass surgery and organ transplantation Wealth is Health.

  ఆరోగ్యమే మహాభాగ్యము; కాని గుండె ఆపరేషన్లు, అవయవమార్పిడి జరుగుతున్న ఈ రోజుల్లో మహాభాగ్యముంటేనే ఆరోగ్యము.

* Riches either serve or govern the possessor.

  భాగ్యాలు మనిషికి తొత్తు, మనిషిని వంచేవి కూడా. —Horace

* All wealth is the product of labor.

  కష్టఫలీ. —Locke

* No good man ever became suddenly rich.

  యోగ్యుడెవ్వడు త్వరితగతిలో ధనవంతుడుకాలేదు. —Syrus

weapon ఆయుధం

* Many people use anger as a weapon.

  చాలామంది కోపాన్ని ఒక ఆయుధంగా ఉపయోగిస్తుంటారు.

—Brahma Kumaris

weather శీతోష్ణస్థితి

* *As a rule man is a fool*
  When it's hot he wants it cool,
  When it's cool he wants it hot,
  Always wanting what is not. — Anonymous

  వేడియున్నప్పుడు చలినిగోరు,
  చలి యున్నప్పుడు వేడిమినాశించు,
  ఏది లేదో అద్దానిని వాంఛించు,
  మనుజుడెంత వెఱ్ఱి మూర్ఖుడో సుమా !

❋ When two Englishmen meet, their first talk is of the weather. — Samuel Johnson

ఇద్దరు ఆంగ్లదేశీయులు కలువగానే, వాతావరణం గురించి తొలిముచ్చట.

wedding పెండ్లి, వివాహము

Marriage ceremony, see/చూడండి blessings, marriage.

వధూవరులను దీవించుట. సర్వసన్మంగళాని భవన్తు. దీర్ఘ సుమంగళీ భవ. శుభం సౌభాగ్యం.

❋ May the Lord Almighty shower His choicest blessings on this happy married couple.

ఈ జంటకు భగవంతుని దీవెనలు.

❋ Wedding gift. వివాహ కానుక.

❋ Wedding ring.

పెండ్లిలో వధూవరులు ఉంగరాలు మార్చుకొనుట ఒక ముచ్చటైన ఆనవాయతీ.

❋ నాలుగు కళ్ళు రెండయినాయి, రెండు మనసులు ఒకటయినాయి.

❋ Joy, Joy this year, boy next year.

ఈ సంవత్సరం ఆహ్లాదం, ఆనందం వచ్చే సంవత్సరం అబ్బాయి.

wedlock పాణిగ్రహణం , వివాహబంధం

❋ కళ్యాణ ఘడియ ప్రాప్తిరస్తు!

❋ పెళ్లి పందిరిలో వేదికపైని పెళ్ళి పీటల మీద పౌరోహితుల వేదమంత్రములతో బాజా భజంత్రీల వాయిద్యాల మాటున, ఆత్మీయుల దీవెనల నేపథ్యంలో మూడు ముళ్ళుపడాలి. అరుంధతిని చూసేమేరకు ఈ ఇద్దరి జోడీసిద్ధం. శుభపరంపర ప్రాప్తిరస్తు!

welcome ఆహ్వానం, స్వాగతం, సుస్వాగతం

❋ Red Carpet welcome to Prime Minister, followed

by 19 or 21 gun salute as he inspected a ceremonial guard of honour. Hearty welcome accorded.

❋ శ్లో: భానో భాస్కర మార్తాండ చండరశ్మే దివాకర
ఆరోగ్యమ్ ఆయుర్ విజయం శ్రియం మోక్షంచ దేహిమే.
Oh! Apollo, Sun-god Bless us with health, lon gevity, success, fame and bliss.

❋ శ్లో: రశ్మిమంతం సముద్యంతం దేవాసుర నమస్కృతమ్
పూజయస్వ వివస్వంతం భాస్కరం భువనేశ్వరమ్.
May the Lord Sun-god shining with a golden hue, who is the bestower of Light, target of worship of all other Gods and Rakshasas shower His Di vine grace and brightness on this august audience.

❋ స్వాగత సుమాంజలి.
Welcome with palms placed together; symbol of WELCOME group of hotels in India.

❋ పష్పమాలతో సత్కరించుట, పుష్పాలంకృతులను చేయుట; పుష్పగుచ్ఛములు అందజేయుట.
Welcome by galanding; welcome by bouquets.
శాలువతో త్కరించుట.Honouring with a shawl.

❋ Welcome showers. ఆహ్వానజల్లులు జల్లులు.

❋ 21gun salute welcome.
21తుపాకీ ధ్వనులతో గౌరవ వందనం స్వీకరించారు.

wife భార్య

❋ శ్లో: కార్యేషు దాసీ కరణేషు మంత్రీ రూపేచ లక్ష్మీ క్షమయాధరిత్రీ,
మాతాసుపుత్రే శయనేషు రంభా షట్కర్మయుక్తా సహధర్మచారిణీ.
పనులు నిర్వర్తించటంలో దాసివలెను, సలహాలివ్వడంలో మంత్రివలెను, రూపములో లక్ష్మీదేవిని పోలి, ఓపికలో భూదేవి వలె సహనం చూపిస్తూ,

వాత్సల్యంలో తల్లివలె, పడకలో రంభను పోలియుండి – ఈ అరుగుణములతో ఒప్పారునది భార్యామణి.

* There is no life without a wife.
  భార్యలేని జీవనం దుర్భరం.
* A wife is a knife for the henpecked.
  భార్యా భయపీడితునకు ఆమెతో జీవనం అంపపుకోత.
* ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు.
* A wife is the peculiar gift of Heaven. – Pope
  పెండ్లాం విశేషమైన స్వర్గకానుక.
* Better half. పురుషునికి సగం మేరకు శక్తి.

will 1.ఇష్టం 2. వీలునామా

* Where there is a will, there is a way.
  ఇష్టం ఉంటే మార్గం ఉంటుంది.

ఆస్తి పంచుకోవటానికి తగాయిదాలు లేకుండా వీలుగా వ్రాసినది కాబట్టి ' వీలునమా' అన్నారు.

wisdom వివేకం

* Wisdom of Hippocrates " Air inside the lungs is called breath, air outside the lungs is called wind"
  ఊపిరితిత్తుల్లో చేరే గాలిని ఊపిరి అంటారు, బయట ఉండే గాలిని వాయువు అంటారు. – హిపోక్రిటిస్ వివేక వచనం.
* A wise man knows everything; a shrewd one, everybody. – Anonymous
  జ్ఞానికి అంతా తెలుసు; చతురతగలవాడు అందరినీ విమర్శిస్తాడు.
  – అనామధేయం
* Wisdom tooth జ్ఞాన దంతం. Wisdom may not sur face even after wisdom tooth erupts.
  జ్ఞానదంతం వచ్చినా జ్ఞానం రాక పోవచ్చు.

* Wise men learn more from fools than fools from the wise. — Cato the Censor

మూఢులు వివేకుల దగ్గర నుంచి నేర్చుకోవాల్సిన దాని కన్నా ఎక్కువ వివేకులు మూఢుల దగ్గర నుంచి నేర్చుకుంటారు.

* It is easy to be wise after the event.

— English proverb

పబ్బం గడిచిన తర్వాత మేల్కొంటారు. — ఆంగ్ల సామెత

ముప్పు జరిగిన తర్వాత జ్ఞానోదయం.

* Some are weather- wise, some are otherwise.

— Franklin, *Poor Richard's*

వాయుస్థితిని విచారించేది కొందరు, తతిమ్మావాటిని విచారించేది కొందరు.

* The heart is wiser than the intellect.

బుద్ధి మేధకన్నా మిన్న. — J.G. Holland, *Katrina*

* *In youth and beauty wisdom is but rare!*

— Homer, *Odyssey*

యౌవ్వన సొగసులో వివేకం యొక్క పరిపక్వత ఉండదు.

* Great men are not always wise.

— JOB XXXII.7

మహానుభావులందరూ వివేకులు కాకపోవచ్చు.

* గడ్డి పోచలు పేని గట్టి ఏనుగు నేని కట్టువాడే జ్ఞాని. — ఆరుద్ర
* Wisdom is only found in truth. — Gothe

వివేకం సత్యంలోనే ఇమిడి ఉన్నది.

* Nine-tenths of wisdom consists in being wise in time.

—Theodore Roosevelt, Speech.1917

సమయస్ఫూర్తి ప్రవర్తనే వివేకం

* The doorstep to the temple of wisdom is a

knowledge of our own ignorance.

— Spurgeon, *Gleanings among the Sheaves*

మన అజ్ఞానమే జ్ఞానమందిరానికి సోపానం.

* A word to the wise is sufficient. — Terence

  వివేకికి ఒక పదమైనా మందలింపే.

* Wisdom is not synonymous with knowledge.

  ఎఱుక వేరు, వివేకం వేరు.

* The wise are those who know the Self.

  తన్ను తాను తెలుసుకున్నవాడే వివేకి. —Sai Baba

wish అగుగాక

* Wish you a speedy recovery.

  మీకుశీఘ్రముగా స్వస్థత చేకూరు గాక!

* Best wishes for a safe and pleasant journey.

  మీ ప్రయాణం ఆనందమయం, శుభప్రదమూ అగు గాక.

* Wishing the function all success.

  ఈ ఉత్సవ సందర్భముగా జయాభినందనలు.

* Wish you to be well; wish your welfare/ well-being మీ శ్రేయస్సు కోరుకుంటున్నాం.

* Wish you to be well-to-do.

  మీకు లక్ష్మీకటాక్షం కలుగు గాక!

* Your well- wisher. మీ శ్రేయోభిళాషి.

* Wish you a delightful Diwali, happy Pongal, victorious Dusserah, pleasant Id (d) -ul- Fitr (Ramzan), Merry Xmas.

  దీప్తిమంతమైన దీపావళి, శుభ సంక్రాంతి, సంక్రాంతి సంబరం దసరా సరదా, రమ్యమైన రమ్‌జాన్, ఉల్లాసమైన క్రిస్ట్‌మస్ వేడుకలు కోరుకుంటూ శుభాకాంక్షలు అందజేస్తున్నాం.

wit చమత్కారం

* Wit is the salt of conversation.

  చమత్కారం సంభాషణకు చవి/ రుచి. — Hazlitt

* witticism: witty saying. చమత్కారవచనం, చతురోక్తి.
* At one's wits' end: not knowing what to do.

  ఏమి చేయాలో తెలియని స్థితి.

woman స్త్రీ

* A woman is a mystery right from the tip of her toe to the hair on her head.

  — O.P. Nayyar

  ఆడదానిలో నఖశిఖ పర్యంతం మర్మము దాగిఉన్నది.
* When man is angry, he defines woman as ' woe to man'.
* Cliche: ' behind every successful man there is a woman'.

  'స్త్రీ నీడలో పురుషుడు జయం సాధిస్తాడు' అనునానుడి.

wonder వింత

* Seven wonders of the world:
  1) Leaning Tower of Pisa.
  2) Hanging Gardens of Babylon.
  3) Taj Mahal of India.
  4) Pyramids of Egypt.
  5) Statue of Liberty.
  6) Eifel Tower, Paris, France.
  7) Great wall of China.

word పదం

* Impossible is a word only to be found in the dictionary of fools. —Napolean

అసాధ్యం అనే పదం మూర్ఖుల నిఘంటువులోనే ఉంటుంది.

* A soothing word in the hour of need is a tonic for the mind.

ఆపదలో నున్నవారికి ఆదరింపు పలుకు వారి మనస్సుకు టానిక్ లాంటిది.

* A thousand wise words can go completely unnoticed, and one thoughtless word can provoke an utterly nonsensical furore. —Vaclav Havel

వివేకమైన/విలువైన వేల పదాలు గమనం లేకుండా దొర్లి పోవచ్చుగాని ఒక్క అసభ్యపదం వెర్రి గగ్గోలు పుట్టిస్తుంది.

* Thought is the root of a word.

వాక్కుకు మూలం సంకల్పం.

work పని, కర్తవ్యం

* 'Work is worship' కర్తవ్యమే పూజ.
* పని మీద హక్కును ప్రాథమిక/ జన్మ హక్కుగా భావించండి.
  Devotion to work is to be regarded as one's own birthright.

world ప్రపంచం

* *All the world is a stage, And all the men and women merely players.*

—Shakespeare, *As you Like It*, Act II.Sc.7

ప్రపంచం ఒక రంగ స్థలం, స్త్రీలు పురుషులు ఆందరు నటులు.

* Life in this world is a chess-board; we are all pawns in it.

జీవిత చదరంగంలో మనమందరం పావులం/కదిలే జీవులం.

* ధనమూలమిదం జగత్.
  Every thought is for earning money.

worry వ్యాకులము

* Worry is interest paid on trouble before it becomes due. —Graffiti,*Deccan Chronicle*

* చెప్పులోని ఱాయి, చెవిలోని జోరీగ,
కంటిలోని నలుసు, కాలిముల్లు,
ఇంటిలోని పోరు ఇంతింత గాదయా!
విశ్వదాభిరామ, వినురవేమ!

wrong తప్పు

* The remedy for wrongs is to forget them.
తప్పులు మరచిపోతే సుఖం. —Syrus

* Forgetfulness is Nature's safety valve.
మరపు అనేది మనస్సుకు రక్ష.

y

young చిన్న

* Old in age, yet young in spirits.
వృద్ధాప్యంలో కూడా భావాలు లేతవి.

youth యౌవనం

* In youth we learn; in age we understand.

—Marie Ebner- Eschenbach

యౌవనంలో నేర్చుకుంటాం; వయస్సు ముదిరిన కొద్దీ అర్థం చేసుకుంటాం.

* Youth comes but once in a lifetime.
యౌవనం జీవితకాలంలో ఒకే సారి వెలుగు. —Long fellow

* *We think our fathers fools, so wise we grow;*
Our wiser sons, no doubt, will think us so.

—Pope. *Essay on Criticism*

మనతండ్రులు మూర్ఖులని మన అపోహ. కాని మన తనయులు

మనం మూర్ఖులమని అంచనా వేస్తారు.

* నవయువతకు దివ్యభవిత.
* Youth and beauty are not permanent.

వయసు సొగసు శాశ్వతం గావు.

Z

zenith ఉచ్ఛ్రాయము

* Zenith of power,

అధికారంలో పై చేయి—ఉచ్ఛ్రాయదశ.

* Zenith of strength, valor.

బలంలో మేటిగా ఉన్న స్థితి ; పరాక్రమం.

జాతీయ గీతం

జనగణమన అధినాయక జయహే
భారత భాగ్యవిధాతా !
పంజాబ, సింధు, గుజరాత, **మరా**ఠా,
ద్రావిడ, ఉత్కళ, వంగ !
వింధ్య, హిమాచల, యమునా, గంగ,
ఉచ్చల జలధి తరంగ !
తవ శుభనామే జాగే !
తవ శుభ ఆశిష మాగే !
గాహేతవ జయ గాథా !
జన గణ మంగళ దాయక జయహే
భారత భాగ్య విధాతా !
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే !

తాత్పర్యము:- భారతావనిజనులందరి మనస్సులకు అధినేతవూ, భారత భాగ్య విధాతవూ అయిన నీకు జయమగు గాక ! పంజాబు, సింధు, గుజరాతు, మహారాష్ట్ర, ద్రావిడం, ఉత్కళ, వంగదేశాలతోను, వింధ్య హిమాలయ పర్వతాలతోనూ, యమునా, గంగా ప్రవాహాలతోనూ, ఉవ్వెత్తుగా లేచే సముద్రతరంగాలతోనూ విలసిల్లే ఓ భారత భాగ్యవిధాతా ! వాటికి నీ శుభనామం మేల్కొలుపు కలిగిస్తుంది; అవి నీ ఆశీస్సులు కోరుకుంటాయి; నీ జయ గాథల్ని గానం చేస్తాయి. సకల జనులకు మంగళప్రదాతవూ, భారతభాగ్యవిధాతవూ అయిన నీకు జయమగుగాక! జయమగుగాక ! జయమగు గాక !

వివరణ: 'మరాఠా' అంటే మహారాష్ట్రం. 'ద్రావిడ' అంటే తమిళ, ఆంధ్ర, కర్ణాటక, కేరళ ప్రాంతాలు. 'ఉత్కళ' అంటే ఒరిస్సా, 'వంగ' అంటే ఇప్పటి పశ్చిమ బెంగాలు.

❋❋❋❋❋

Author
Prof. Dr. O.A. SARMA
BSc MBBS MD TDD FCCP (USA)
FNCCP FIAMS FCGP FIMSA

Address : 1-10-70, Ashoknagar, Hyderabad-500 020

BOOKS WRITTEN : క్షయవ్యాధి సమాచారము
Tuberculosis Samachar ,Word Games
Quiz, Medical Words Quiz, పదామృతము,
Jai Scientists, Wise Time -Pass విజ్ఞాన కాలక్షేపం,
Medical Dictionary English - English- Telugu,
Concise Medical Dictionary English - Telugu.

About the book

This book is a treasure - house of information containing sayings, quotations, idioms & phrases, jokes, proverbs, quiz exercises, ways of the world, etc. It will be handy to choose the appropriate saying(s) for the appropriate occasion .

A book is a silent teacher - the most endearing gift you can well think of for your children, kith and kin.

ఈ పుస్తకం గురించి

ఈ పుస్తకం ఒక విలువైన సమాచారవస్తుదీపిక. ఇందులో సూక్తులు, ఉద్ధారములు, భాషీయములు, వాక్యభాగములు, జోకులు, సామెతలు, క్విజ్‌లు, లోకం పోకడలు వగైరా విషయములు విశదీకరింపబడినవి; సందర్భానుసారంగా జీవితంలో ప్రతిఘట్టములోను ఛలోక్తి గా విసరవచ్చును, వాడవచ్చును.

పుస్తకం నిశ్శబ్ద అధ్యాపకుడు - ఇది మీ పిల్లలకు, బంధువర్గానికి, మిత్రులకు అనువైన పుస్తకబహూమతి.